బీఆర్ఎస్ బహిరంగ సభకు వేల సంఖ్యలో తరలి రావాలి

రాజ్యసభ సభ్యులు రవిచంద్ర

నవతెలంగాణ-గార్ల

నవంబర్ 1వ తేదీన ఇల్లందు పట్టణంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల శంఖరావం బహిరంగ సభకు సియం కేసీఆర్ హజరుకానున్న నేపథ్యంలో మండలం నుండి 10 వేల మందిని తరలించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజ్ రవిచంద్ర, స్దానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలోని శ్రీ వేట వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం గంగావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ పాలకులు ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుక వెళ్ళి ఎమ్మెల్యే హరిప్రియా గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు భూక్య బుజ్జి, బి.భారతీ, వి.జానకి రాణీ, ఎ.బన్సీలాల్, డి.సక్రు, శీలం శెట్టి రమేష్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్,కో-అప్షన్ సభ్యులు ఖదీర్, నియోజకవర్గ, మండల నాయకులు బానోత్ హరిసింగ్ నాయక్, పానుగంటి రాధాకృష్ణ,ఎల్.ఉమేష్, బి.మురళీ, ఎన్.నరసింహ, బి.హరిలాల్, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్, పార్టీ అనుబంధ సంఘాలు, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ వెంకటేశ్వర బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ నిర్వహించినట్లు డిఎస్‌పి వెంకటేశ్వర బాబు తెలిపారు. శుక్రవారం తొర్రూరు సిఐ సత్యనారాయణతో కలిసి రికార్డులను పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించుతున్న క్రమంలో ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను మర్యాదపూర్వకంగా పరిశీలించి వారి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ సత్యనారాయణ ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పట్టణంలో 'పల్లా' ప్రచారం

రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు ప్రచార హోరు

తరలి వచ్చిన వేలాది మంది కార్యకర్తలు

నవతెలంగాణ-జనగామ

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం జనగామ రైల్వే స్టేషన్ నుండి ఆర్టిసి చౌరస్తా వరకు వేలాది మంది కార్యకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. బోనాలు, కోలాటాలతో ప్రచారం నిర్వహించారు.పట్టణానికి చెందిన ఆయా వార్డుల బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. కార్యకర్తల నినాదాల హోరుతో ప్రచారం ముందుకు సాగింది. ప్రతి దుకాణదారునికి అభివాదం చేసుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్తూ పల్ల ప్రచారం ముందుకు సాగించారు. పట్టణంలోని వ్యాపార వాణిజ్య కేంద్రాల యాజమాన్యులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ మూడోసారి ముఖ్యమంత్రిగా చంద్రశేఖర్‌రావును ఎన్నుకొని జనగామ అభివృద్ధికి బాటలు వేసేందుకు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని సూచించారు. ఈ సందర్భంగా అల్లా మాట్లాడుతూ తాము ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానన్నారు.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గుడుంబా స్థావరాలపై స్థానిక పోలీసులు దాడులు చేసి గుడుంబా తయారీ చేసే బెల్లం పానకం ధ్వంసం చేశారు. మండలంలోని సోమారపుకుంట తండా, తులసి తండాలలో జిల్లా ఎస్పీ జి పాటిల్ ఆదేశాల మేరకు తొర్రూర్ డిఎస్పి వెంకటేశ్వర బాబు ఆధ్వర్యంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, అరుణ రాంజీ నాయక్ ఆధ్వర్యంలో తండాలలో శుక్రవారం దాడులు చేశారు. 2000 లీటర్లు బెల్లం పానకం ధ్వంసం చేసి, 4గురు వ్యక్తులు నుండి 30 లీటర్లు గుడుంబా సీజ్ చేసి అట్టి వ్యక్తుల పై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ గుడుంబా తయారీ దారులను బైండోవర్ చేయడం జరుగుతుందని, ఎవరైనా రిపీటెడ్‌గా గుడుంబా కేసులలో ఉంటే వారిపై పిడి యాక్ట్ కేసులు పెడుతామని హెచ్చరించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | అక్టోబర్ 21, 2023 | www.navatelangana.com

జీడబ్ల్యుఎంసీ అకౌంటెంట్ అరెస్ట్

నవతెలంగాణ-మట్టెవాడ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సిసి అధికార దుర్వినియోగానికి పాల్పడి తప్పుడు బిల్లులు పెట్టి 2 కోట్ల 32 లక్షల నిధులు స్వాహా చేసిన కేసులో పోలీసులు కూపి లాగి విచారణ చేస్తున్న క్రమంలో అకౌంట్స్ సెక్షన్లో పనిచేస్తున్న ఆఫీసర్ ఉమాకాంత్ సహకరించినట్లు విచారణలో తెలియడంతో మట్టెవాడ పోలీసులు గురువారం ఉమాకాంత్ని అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్లో విచారించగా అతను నిధులు మంజూరి విషయంలో అకౌంట్ సెక్షన్ లో గతంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్గా ఉండే అన్వేష్కు సహకరించినట్లు అంగీకరించి నేరం ఒప్పుకోవడంతో ఉమాకాంతుని న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టగా న్యాయస్థానం రిమాండ్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల మేరకు అతనిని పరకాల సబ్జైలుకు పోలీసులు తరలించారు.

పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టాలి : ఈర్ల కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



వచ్చే పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం 14వ డివిజన్ ఎన్టీఆర్నగర్లో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంఎస్పి తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేపట్టిన రథయాత్ర ఈనెల 24న వర్ధన్నపేటకు చేరుకుంటున్న సందర్భంగా మాదిగలు, మాదిగ ఉప కులాలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజాస్వామ్యవాదులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఏఈఓ మానసపై విచారణ

- 'నవతెలంగాణ' కథనానికి స్పందించిన అధికారులు
- పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదిక అందిస్తాం
- జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్సింగ్

నవతెలంగాణ-ఆత్మకూర్

వ్యవసాయ విస్తరణ అధికారి మానస పై విచారణ చేసి జిల్లా పూర్తి నివేదిక అందజేస్తామని జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారి రవీందర్ సింగ్ అన్నారు.శుక్రవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల వ్యవసాయ అధికారి మానస పై నవ తెలంగాణలో వచ్చిన వార్త కథనానికి స్పందించి జిల్లా ఉన్నతాధికారి విచారణ చేపట్టారు. అందులో భాగంగానే మండల వ్యవసాయ అధికారి ద్వారా నీరుకుళ్ల క్లస్టర్ విలేజ్ లోని రైతులను వివరాలను అడిగి తెలుసుకుంటామన్నారు. రైతులను వివరాలను అడిగి తెలుసుకుని నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారితో మర్యాదపూర్వకంగా ఉండేలా సూచించినట్టు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారి విచారణపై మండల వ్యవసాయ అధికారిని చరవాణిలో సమాచారం అడగగా పొంతనలు లేని సమాధానం చెప్పడం గమనార్హం.

దసరా ఉత్సవాలకు సహకరించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



గత కొన్నేళ్లుగా రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా నిర్వహించే సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలకు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు సహాయ సహకారాలు అందించకపోవడం అత్యంత బాధాకరమని ఇది ప్రజల మనోభావాలకు సంబంధించి సున్నితమైన విషయమని అధికారులు ఏర్పాట్లకు సహకరించాలని ఉర్సు రంగలీల మైదానం సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు అన్నారు. దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై గురువారం కరీమాబాద్ లోని ఆదర్శ పరపతి సంఘం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓరుగల్లు నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా దసరా రోజున నిర్వహించే రావణాసురవధ కార్యక్రమానికి ఎలక్షన్కోడ్ పేరుతో ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం విచారకరమన్నారు. ఆదివారం జరిగే సద్దుల బతుకమ్మ సోమవారం జరిగే దసరా, రావణాసుర వధ కార్యక్రమానికి అధికారులు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడిద మధుసూదన్, మండ వెంకన్న గౌడ్, వడ్నాల నరేందర్, వంగరి కోటేశ్వర్, కేశవమూర్తి, రాంప్రసాద్, పొగాకు సందీప్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పండుగ పూట కరెంటు కోతలు

నవతెలంగాణ-పర్వతగిరి


మండలంలోని చింత నెక్కొండలో పండుగ పూట అని చూడకుండా కోతలు విధిస్తున్నారు.గతం లో కూడా పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా, కరెంటు కోతలు మాత్రం ఆపడం లేదు.ఇలా ప్రతీ రోజు పదిసార్లు కట్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.దీంతో ఇండ్లల్లో ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయి. ఇదేమిటని సంబంధిత అధికారులను అడిగితే ఎల్సీల పేరుతో ఆయా చోట్ల మరమ్మతులు చేపడుతున్నట్లు సాకులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు దృష్టిసారించి కోతలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే గండ్రతోనే అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలోనే మండలం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో శుక్రవారం సర్పంచ్ రాజిరెడ్డి గ్రామంలోని వార్డులలో పర్యటించి గండ్ర హయాంలో జరిగిన అభివద్ధిని ప్రజలకు వివరించారు. ఆయన వెంట పి ఎ సి ఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, నాయకులు బండా జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విరబూసిన పెర్షియన్ కార్పెట్ కాక్టస్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకొ డెపాక గ్రామానికి చెందిన వన ప్రేమికుడు కోమనేని రఘు ఇంటి ఆవరణలో అ రుదైన పెర్షియన్ కార్పెట్ కాక్టస్ను శాస్త్రీయంగా (ఎడిత్కోలియా గ్రాండిస్) మొక్క అందమైన గొప్ప పువ్వును పూసింది. పువ్వులకారియన్ లాంటి వాసన పరాగసంపర్కం కోసం ఈగలు, ఇతర కీటకాలను ఆకర్షిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఎడారి తోటలలో అలంకారంగా ఈ మొక్కలు సాగు చేయబడతాయి. చాలా తేలికైన మరియు సాపేక్షంగా అధిక (60ఎఫ్/15 సెంటిగ్రేడ్ కంటేఎక్కువ) శీతాకాలపు ఉష్ణోగ్రతలతో దాని పెరుగుతున్న అవసరాల కారణంగా ఇది ఉంచడానికి చాలా కష్టమైన మొక్కగా ఖ్యాతిని పొందింది. తక్కువ ఉష్ణోగ్రతలతోకలిపి కుళ్ళిపోయే అవకాశంఉంది. పెర్షియన్ కార్పెట్ ఫ్లవర్ కాండం ఇథియోపియా, సోమాలి యాలో కూరగాయలుగా ప్రజలు వినియోగిస్తారు. జనవరి 2018లో గుజరాత్ నించి మిత్రుడు ఈ మొక్కను అందజేయడంతో, అపరూపంగా ఈ మొ క్కను పెంచగా మొదటిసారి 2020లో 3 పూవ్వులు పూసాయని, ఈ ఏడాది రెండు పువ్వులు పొద్దున్నే పూసాయని,చాలా అరుదైన పుష్పమ నీ రఘు తెలిపాడు. ఈపువ్వును చూడడానికిగ్రామస్తులు తరలివచ్చారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లా వత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్రపురి వెంకటేశ్వర్లు, పర్వతగిరి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సావిత్రి ఆధ్వర్యంలో ఇస్లావత్ తండా కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ధరావత్ బద్రు నాయక్, ఉపాధ్యక్షుడు గా మూడు మదన్ లాల్,ప్రధాన కార్యదర్శిగా ధరంసోత్ యాకూబ్, కోశాధికారి గా మూడు బిక్షపతి, ముఖ్య సలహాదారులు గా మూడు వెంకన్న,అలాగే ఇస్లావత్ తండాయూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ రవీందర్, ఉపాధ్యక్షులుగా మూడు జవహర్లాల్ ఎన్నికైనారు. ఈ కార్యక్ర మంలో కత్తుల వెంకన్న, గ్రామ కోశాధికారి కత్తుల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ యాక్య నంధ్యా నాయక్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కత్తుల శ్రీనివాస్ మరియు వద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

తీవ్రంగా శ్రమిస్తున్న మంత్రి 'ఎర్రబెల్లి'

- పాలకుర్తిలో జోరుగా ఎన్నికల ప్రచారం
- అభ్యర్థులను ప్రకటించని ప్రతిపక్షాలు





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గాల్లో పాలకుర్తి ఒకటి. అక్కడినుంచే బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు మళ్లీ బరిలోకి దిగుతున్నారు. విపక్షాలు ఇప్పటికీ అభ్యర్థులను ప్రకటించ లేదు. ఎర్రబెల్లికి ప్రత్యర్థిగా కాంగ్రెస్నుంచి అభ్యర్థి ఖరారు కాలేదు. అయితే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్రెడ్డి హామీతో ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రంగంలోకి దిగి ప్రచారం చేయడం ప్రారంభించారు. ఇటీవల తొర్రూరులో జరిగిన బహిరంగసభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. డాలర్లు వస్తున్నాయ్..తీసుకోండి.. బీఆర్ఎస్ను గెలిపించా లని ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ టికెట్ కోసం హనుమాండ్ల ఝాన్సీరెడ్డితోపాటు మరో ఎన్ఆర్ఐ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారైతే నియోజకవర్గ ముఖచిత్రం మరింత స్పష్టం కానుంది. 'ఎర్రబెల్లి' 2009, 2014 ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో గెలిచారు. ఆ రెండు ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీచేసిన 'ఎర్రబెల్లి' 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి 53 వేల భారీ మెజార్టీతో గెలుపొందారు.

వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎర్రబెల్లి దయాకర్రావు నియోజకవర్గాల పునర్విభజనలో పాలకుర్తి నియోజకవర్గానికి మారారు. ఇక్కడ నుంచి 2009, 2014 ఎన్నికల్లో ఎర్రబెల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్నేత దుగ్యాల శ్రీనివాసరావు, ఎర్రబెల్లికి గట్టి పోటీని వ్వడంతో స్వల్ప మెజార్టీతో గెలిచారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి జంగా రాఘవరెడ్డిపై 53వేల భారీ మెజార్టీతో గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడానికి ఎర్రబెల్లి తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత నేపథ్యంలో ఓటమి ఎరుగని ఎర్రబెల్లి దయాకర్రావు ఒకవైపు, మరోవైపు ఆయన సతీమణి ఉషా దయాకర్రావు నియోజకవర్గంలోని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తూ దూకుడు పెంచారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై అయోమయం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పేరు ఖరారైనట్టేనని బలమైన ప్రచారం జరిగినా, తొలి జాబితాలో ఝాన్సీ పేరు ప్రకటించకపోవడం గందరగోళంగా మారింది. ఝాన్సీకి నియోజకవర్గంలో ఉన్న బంధుగణం, గతంలో వారి కుటుంబం చేసిన సేవా కార్యక్రమాలతో రేవంత్రెడ్డి హామీతో రంగంలోకి దిగి గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొల్పారు. అభ్యర్థిని ఖరారు చేయకపోవడంతో ఆపార్టీ కార్యకర్తల్లో నిరాశ నెలకొంది. త్వరగా అభ్యర్థిని ప్రకటించాలని కోరుతున్నారు.

బీజేపీ నుంచి నేటికీ అభ్యర్థిని ప్రకటించలేదు. బీఆర్ఎస్, బీజేపీ అంతర్గతంగా కుమ్మక్కయ్యాయని ప్రచారం జరగడంతో బీజేపీపై ప్రజల్లో ఆసక్తి తగ్గింది.

పోలీసు అమరవీరుల త్యాగాలను మరువవద్దు

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి





శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరు స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా రేపటి నుండి 31 తారీఖు. వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమములో డిసిపిలు మురళీధర్, రవీందర్, అబ్దుల్బారి, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, రాగ్యానాయక్ తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





నరేందర్ గెలుపే లక్ష్యంగా సమన్వయ కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-వరంగల్

తూర్పు ఎమ్మెల్యేగా నన్నపనేని నరేందర్ను భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంగా 12వ డివిజన్ మార్కండేయ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్, 12 వ డివిజన్ ఇంచార్జ్ యెలుగం శ్రీనివాస్, కార్యదర్శి కాశెట్టి వేణు ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. డాక్టర్స్ కాలనీ-1,2, లక్ష్మి మెగా టౌన్షిప్, ఎస్పిఆర్ నగర్, తుమ్మలకుంట, కేఎల్ మహేంద్ర కాలనీకి చెందిన కార్యకర్తలు, నాయకులను సమన్వయకమిటీ సభ్యులుగా నియమించారు. సమన్వయ కమిటీ సభ్యులుగా బూర రమేష్, అడిగొప్పుల సంపత్, గుర్రం చంద్రశేఖర్, యతిరాజ నరసింహ, ఎండీ ఖాజామియా, తరికొప్పుల శంకర్, కర్నాకర్ రెడ్డి, కాశెట్టి వీరస్వామి, వేల్పుకొండ రవీందర్, శ్రీనివాస్, ఎండి కాసిం, కూచన ఓదెలు, పద్మజ, పిండి శివ, బండి శీను, రావులపల్లి వీరన్న, కూరపాటి సంపత్, ఎండి.హుస్సేన్, ఎండి మోసిన్ ను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో బైరి నర్సయ్య, తెలంగాణ రాజు, తుమ్మ సతీష్, 12 వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరూరి గెలుపుకు ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం మండలంలోని దౌలత్నగర్లో గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమం లో బాగంగా 100 ఓట్ల ఇంచార్జీ బర్ల హరీష్ గడప గడపకు వెళ్లి రమేష్ గెలుపు కోసం ప్రచారం చేశారు.టిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, సంక్షేమ ఫలాల అభివద్ధి, 24 గంటల కరెంటు, కల్యాణ లక్ష్మి, రైతుబంధు, కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ల పంట పొలాలకు, కంటి వెలుగు, ఆసరా పెన్షన్, వికలాంగులకు పింఛను పెంపు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పులిగిల్లలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన చెన్న వజ్రమ్మ, భోగం సాయిలు, గజ్జి కష్ణ సాగర్ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉం టామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పులిగిల్ల గ్రామానికి చెందిన నడికూడా మండల బిఆర్ఎస్ ఎస్సిసెల్ అధ్యక్షులు ఇనుగాల సదానందంని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే వెంటా పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురుశెట్టి చంద్రమౌళి, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మచ్చ రవీందర్, నందికొండ జైపాల్ రెడ్డి, జిల్లా రైతు కోఆర్డినేటర్ బొల్లే బిక్షపతి, మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్, ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కాజీపేట

అక్టోబర్ 23 న హనుమకొండ జిల్లా కు విచేస్తున్న మంద కష్ణ మాదిగ రథ యాత్రను విజయవంతం చేయాలనీ ఎంఎస్పి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ చిలువేరు ఆశీర్వాదం మాదిగ అన్నారు. కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పీ మహిళా సంఘాల నేతలు, కుల పెద్దల సమక్షంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ఆయన మాట్లా డుతూ 23న హనుమకొండకు మంద కృష్ణమాదిగ రథ యాత్రతో విచ్చేస్తుం దని జిల్లాలోని ప్రతిగ్రామం నుండి ప్రజలు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్కనుకుంట వెంకటస్వామిమాదిగ,సారంగపాణి మాదిగ, బస్కే శంకర్, గాదం అనూష,చిలువేరు కోమల, శారద, ఆకారపు కీర్తన, కొడవటి కొమ్మల, రజిత, కోమల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాజుయాదవ్

నవతెలంగాణ-హసన్పర్తి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా భాషబోయిన రాజుయాదవ్ను నియమిస్తూ యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము రమేష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన యూత్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రెపల్ల రంగనాథ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము రమేష్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సార్లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు
- ఐదుగురికి తీవ్ర గాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం







నవతెలంగాణ-హసన్పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు ద్విచక్రవాహనాలు ఎదురె దురుగా ఢీకొనడంతో ఐదుగురు విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. కాజీపేట ఏసీపీ డేవిడ్రాజు, హసన్పర్తి ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సై సురేష్ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం... అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఎస్సార్ కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ వేడుకల అనంతరం విశ్వవిద్యాలయానికి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఉత్సాహంగా ఉన్నారు. ఈ క్రమంలో ఎస్సార్ విశ్వవిద్యాలయానికి చెందిన సీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులు తోట హార్థిక్, సాయి దీపక్లు తమ ద్విచక్రవాహనంపై విశ్వవిద్యాలయం ప్రధాన గేటు ద్వారా లోపలికి వస్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా మరో ద్విచక్రవాహనంపై ముగ్గురు బయటి విద్యార్థులు వికాస్, సాయిరాం, కార్తిక్లు విశ్వవిద్యాలయం నుంచి బయటకు వెళుతున్నారు. ఇంతలో ఏం జరిగిందో ఏమోతెలియదు కాని ఒక్కసారిగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న శబ్దంతో కళాశాల విద్యార్థులు ఉలిక్కిపడ్డారు. దీంతో రెండు ద్విచక్రవాహనాలపై ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు రోడ్డుపై విఘ తజీవులుగా పడిఉన్నారు.

వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది, తోటి విద్యార్థులు రోడ్డుపై ఆర్థనాథాలతో విలపిస్తున్న గాయపడిన వారిని 108 అంబులెన్స్ వాహనంలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో వికాస్, హర్థిక్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ఘటన జరిగిన పరిస్థితిని చూస్తే మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదానికి కారణమై ఉంటుందని పలువు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

అయితే ప్రమాదానికి కారణమైన విద్యార్థులు విశ్వవిద్యాలయానికి వచ్చే ముందు ఎక్కడ మద్యం సేవించారనే విషయాన్ని విచారిస్తే అసలు విషయం వెలుగులోకి వస్తుందని స్థానికులు చెబుతున్నారు.

సీపీని కలిసిన కేయూ విద్యార్థి నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు వరంగల్ పోలీసు కమిషనర్‌ను తన ఛాంబంలో కలిశారు. నిరుద్యోగి ప్ర వళిక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో వారి కుటుంబానికి న్యాయం చేయాలని శాంతియు తంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయ కులపై స్థానిక బీఆర్ఎస్ నాయకులు గుండాలు గామారి దాడి చేశారన్నారు. స్థానిక సీఐ పు ల్యాల కిషన్, ఎస్ఐ జక్కుల పరమేశ్వర్, తోట మహేందర్‌రెడ్డిలు విద్యార్థి నాయకులను పరుష పదజాలంతో తిట్టుకుంటూ పిడిగుద్దులు గుద్దుతూ గాయపరిచారని గిరిజన శక్తి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజు నాయక్ పై సబ్ ఇన్స్పెక్టర్లు తీవ్రంగా దాడి చేసి గాయపరిచారని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని స్థానిక సర్పంచి మరియు ఎంపీపీ కాట్ల భద్రయ్య పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పోలీసుల చేతిలో గాయపడిన విధ్యార్థి నాయకుడు గుగులోతు రాజు నాయక్ విధ్యార్థి సంఘ నాయకులు విజయ్ కన్నా, మొగిలి వెంకట్ రెడ్డి(పి.డి.యస్.యూ) మెడ రంజిత్(టి.జి.వి.పి) బొట్ల మనోహర్(బి.యస్.ఫ్) బంధిగా రాకేష్(యూత్ కాంగ్రెస్) జగన్, భూక్య వెంకట్,బానోతు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ



హనుమకొండలోని పద్మాక్షి సిద్దేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 22న ఆదివారం జరిగే సద్దుల బతుకమ్మ, 23న జరిగే దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయదశమి ఉత్సవ సమితి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో విజయదశమి ఉత్సవ సమితి అధ్యక్షులు రావుల సుదర్శన్ ఉపాధ్యక్షులు చీకటి ప్రకాష్ సాంబరాజు రాజ్ కుమార్ కనుకుంట్ల రవికుమార్ పులి రజనీకాంత్ ప్రధాన కార్యదర్శపూల గంధం రాజారాం పెళ్లి రవికుమార్ మాట్లాడుతూ గత 33 ఏళ్ల నుండి సిద్దేశ్వర పద్మాక్షి ప్రాంగణలో నంద రావణాసుర వద కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నాము ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, నేతలు హాజరుకావాలన్నారు.

రేవూరికి టికెట్ ఇస్తే ముకుమ్మడి రాజీనామాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కష్టకాలంలో అండగా ఉన్నటువంటి నాయకులకు టికెట్ ఇవ్వకుండా స్థానికేతరుడు నర్సంపేట ప్రాంతానికి చెందిన రేవూరి ప్రకాష్ రెడ్డికి పరకాల కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే మూకుమ్మడిగా పార్టీ పదులకు రాజీనామాలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వాసు మాట్లాడుతూ 1999 సంవత్సరం నుండి కొండా దంపతులు, 2014 నుండి ఇనగాల వెంకట్రాం రెడ్డిలు పరకాల నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క కుటుంబ కష్టసుఖాల్లో పాల్గొంటూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. కొండా మురళీధర్‌రావు, ఇనగాల వెంకట్రాంరెడ్డిలలో ఎవరికైనా టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సామేలు, రేవూరి జయపాల్ రెడ్డి, అల్వాల రవి, తనుగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని దామర గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు దామర గ్రామానికి చెందిన పచ్చిమట్ల రమేష్ వత్తిలో భాగంగా తాడిచెట్టు పైనుండి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-కాజీపేట



రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం కాజీపేట జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉదయం 11గంటల కంటే ముందు కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని కోమటిపల్లి రైల్వేగేట్ అప్‌లైన్‌లో గుర్తుతెలియని మహిలను రైలు ఢీకొని మృతి చెందింది అన్నా రు. మృతురాలు 55నుండి 60 ఏళ్ల వయసు కలిగి, ఛామన ఛాయ రంగుముఖం, ఎరుపుచీర, ఆకుపచ్చ రంగు జాకెట్ ధరించి ఉందన్నారు. మృతదేహాన్ని ఎంజీఎం తరలించడం జరిగిందని మృతురాలి కుటుంబ సభ్యులు ఎవరైనా జీఆర్‌పీ పోలీసులను సంప్రదించాలన్నారు.

యువకుడి మృతికి కారణమైన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-శాయంపేట

కాలినడకన వెళ్తున్న యువకుడిని వెనుక నుండి అతివేగంగా కారుతో ఢీ కొట్టిన ఘటనలో యువకుడు దుర్మరణం చెందగా, ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూషన్ లో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్న షేక్ నాగూర్ వలి కొత్త ద్విచక్ర వాహనం కొనుక్కోవడానికి ఎయిర్టెల్ పిఎస్ఎం రవికాంత్‌తో కలిసి గురువా రం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మాందారి పేట స్టేజి వద్దకు వెళుండగా, శ్రీసాయి వైన్‌షాప్ సమీపంలో మహేంద్ర టెంపరరీ రిజిస్ట్రేషన్ కారు వెనుక నుండి అతివేగంగా నాగూర్ వలిని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సనిమిత్తం ఎంజిఎంకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు వైన్ షాప్ లోని సిసి ఫుటేజీల ఆధారంగా ప్రమాదానికి కారణమైన కారును గుర్తించి, ప్రమాదానికి కారకుడైన జమ్మికుంట నివాసి టెంకరాల కిషోర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దేవేందర్ తెలిపారు.

వాకర్స్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి వాకర్స్ అసోసి యేషన్ సేవలు అభినందనీయం అని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కం దుకూరి సంజీవ్ అన్నారు. సద్దు ల బతుకమ్మ, దసరా ఉత్సవాల ను పురస్కరించుకొని హసన్ పర్తి పెద్ద చెరువు కట్టపై రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లతో పాటు కట్టపై ఉన్న చెత్తాచెదారం తొలగించే పనులను హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ స్వంత ఖర్చులతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక ట్రాక్టర్ డోజర్, జెసీబీతో పనులు చేయించి కట్టను శుభ్రం చేసి చదును చేయడం పట్ల గ్రామస్తులు, వాకర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పావుషెట్టి వెంకటేశం, అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ప్రధాన కార్యదర్శి అరెళ్లి వెంకటస్వామి, అరెల్లి కుమారస్వామి, పర్శ వెంకటయ్య, రెబెల్లి ప్రకాష్, పర్శసతీష్, వేల్పుల సంపత్ యాదవ్, దాడి సమ్మయ్య, జన్ను రవీందర్, బరుపటి జగదీశ్వర్, మోడెమ్ ఐలయ్య, ఆకుతోట చంద్రమౌళి, శీలం వెంకటేశ్వర్లు, సాయిని రామరాజు, బల్సు కూరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-సంగెం



మండలంలోని నర్సానగర్‌కు చెందిన సుమారు 50మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండు వాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ గ్రా మ పార్టీ అధ్యక్షులు జాటోతు దేవా, జాటోతు భ ద్రయ్య, వార్డు మెం బర్లు జాటోతు రమేష్, పాండు, జాటో తు శంకర్, వెంకన్న, అజ్మీరా రవి, గుగులోతు సమ్మయ్య, జాటోతు జ నార్దన్, తిరుపతి, అనుముల రాజు,రొట్టె మల్లేశం,ఉండిలా బిక్షపతి, వేణు, జాటోతు కిషన్,బుక్క మల్లయ్య,రొట్టె సతీష్,ఆవునూరి సదయ్య, బుక్క శ్రీను, రొట్టె స్వామి, ఓడెల ముత్యాలు,ఉండాలా భాస్కర్,ఓడెల రాజమౌళి,కె ప్రశాంత్, కె.రాజేందర్‌లతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి,వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, ఉం డీలరాజు,ధోనీకేలమల్లయ్య, సర్పంచులు జాటోతు చత్రు నాయక్, బొల్లెబోయిన కిశోరె యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం

- **రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ**

నవతెలంగాణ-హనుమకొండ



రాష్ట్రంలో హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లా ఉన్నారని, దేశంలోనే తెలం గాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. హన్మకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కష్టపడి తెలంగాణ సాధించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారని ఆయన అన్నారు. సాగునీటి కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఎకరాలకు సాగునీరందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయానికి ప్రజలకు 24 గంటల విద్యుత్ అందించటం జరిగిందన్నారు. తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలించిదన్నారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సీఎం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ముస్లింల సంక్షేమం కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యనందిస్తున్నారన్నారు.రజనికాంత్ లాంటి వారే హైదరాబాద్‌కు వచ్చి అమెరికాలా ఉందన్నారు. పేదల కోసం రూ 400 లకే గ్యాస్‌సిలిండర్‌ను ఇస్తానని మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి ఎవరో తెలియని దుస్థి ఉందని ఎద్దేవా వేశారు. కాంగ్రెస్ లో 20 మందిఅభ్యర్థులు సీఎం పదవికోసం పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌అభివృద్ధి జరిగిందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.75 నుంచి రూ.200 ల పెన్షన్లు ఇస్తే బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.500లు నుంచి రూ.2,016లకు పెంచి అందిస్తున్నారన్నారు. విద్య, వైద్యం వ్యవస్థలపై దృష్టిసారించి ప్రజలకు నాణ్యమైన విద్యనందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీపోలీసింగ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని అన్నారు. షి టీమ్స్‌తో మహిళలకు భద్రత పెరిగిందన్నారు. పోలీసులకి ఇన్నోవా వాహనాలని అందించటం జరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గం లో ముస్లింలు 98 శాతం వినయ్ భాస్కర్‌కు ఓటు వేసి లక్ష మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు అన్నా, చెల్లెళ్లు వచ్చి బీఆర్ఎస్, కేసీఆర్‌పైన పొంతనలేని ప్రకటనలు చేశారని, నేటికీ అభ్యర్థులను ప్రకటించలేదు వారంటీ లేని గ్యారెంటీ పథకాలను ప్రకటించి ప్రజల అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టి అబ ద్దాలు హామీలతో గతంలో మాదిరిగానే చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ సమావేశంలో నాయకు లు మర్రి యాదవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్, పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, జిల్లా మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

- **వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా**



నవతెలంగాణ-హన్మకొండ

శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుదామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ రోజు నుండి అక్టోబర్ 31న పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ఈ పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని తొలిరోజైన శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించబడుతుందని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద వివిధ సంఘటనల్లో నక్సలైట్లచేతుల్లో అమరులైన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతోపాటు శోక్ శ్రస్త పరేడ్ నిర్వహించబడుతుందన్నారు. ఈకార్యక్రమంలో కమిషనరేట్ పరిధి లోని ప్రభుత్వ అధికారులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై అమరవీరులకు నివాళులు అర్పించడం జ రుగుతుందని అనంతరం పోలీస్ కమిషనరేట్ నుండి అశోక జంక్షన్ వరకు పోలీస్‌కవాతు నిర్వహించబడుతుందన్నారు. ఈ కవాతులో వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబసభ్యులు పాల్గొంటారని ఆయన వివరించారు.

పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ రక్తదాన శిబిరాలను హన్మకొండ, కాజీపేట డివిజన్ల పరిధిలో 21న, వరంగల్, మామూనూర్ డివిజన్ల పరిధిలో 27న , పోలీస్ కమిషనరేట్ కార్యాలయం, జనగాం డివిజన్ పరిధిలో 28న, స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట డివిజన్ల పరిధిలో 29న అలాగే 30న పరకాల, నర్సంపేట డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా 8వ తరగతి నుండి ఇంటర్ చదువు చున్న విద్యార్థిని, విద్యార్థులకు 'సమర్థవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతికత-ఉపయోగం', డిగ్రీ ఆపై చదువులు చదువుచున్న యువతీ, యువకులకు 'సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరి కట్టడంలో పోలీసులపాత్ర' అనేఅంశంపై **https://for us.gle /b7bejvalokj29Vuz%6** ఆన్‌లైన్ లింక్ ద్వారా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దు భాషల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించబడుతుందని ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లకు కమ్యూనిటీ పోలీసింగ్, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన మరియు ప్రకతి వైపరిత్యాల్లో పోలీసుల సేవలతో పాటు ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి ఫోటో గ్రఫీ పోటీలను నిర్వహింబచడుతుందని. ఈ పోటీల్లో పాల్గొనదలచిన ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి 2023 అక్టోబర్ 24వ తేదీ మధ్యకాలంతో తీసిన మూడు ఫోటోలను **https://forms. gle/FkhB8qy9wypwPVPC%8** లింక్‌లో అప్లోడ్ చేయాల్సి వుంటుందని తెలిపారు.



పోలీసుల పనితీరుతోపాటు పోలీసులు వినియో గిం చే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఆన్‌లైన్ ద్వారా పోలీస్ ఓపెన్ హౌజ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ బ్యాండ్ అధ్వర్యంలో ట్రై సిటీ పరిధిలో వివిధ జంక్షన్లలో పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ జాగతి కళాబృందం సభ్యులచే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ప్రత్యేక పదర్శనలు నిర్వహిస్తారని. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు నిర్వహిస్తున్న పోలీస్ కమిషనరేట్ తెలియజేసారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయి పోలీస్ అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

పారదర్శకంగా మొదటిదశ ర్యాండమైజేషన్ పూర్తి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్**

నవతెలంగాణ-సుబేదారి



పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవీఎం ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం సమీకత కలెక్టరేట్ లోని మినీసమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి ఈవీఎం యంత్రాల మొదటిదశ ర్యాండమైజే షన్ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని, నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్‌రూం తరలించే సమయంలో రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో483పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మన జిల్లాలో 1034. బ్యాలెట్ యూనిట్లు, 800 కంట్రోల్ యూనిట్లు, 785 వీవీ ప్యాట్ అందుబాటులో ఉన్నాయన్నారు. రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అవసరంఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లుకు 25శాతం, వీవీప్యాట్లు 40శాతం అదనంగా కేటాయించడం జరుగుతుందని, వీటిని కలిపి ర్యాండమెజేషన్ చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారద ర్శకంగా ర్యాండమైజేషన్ చేశామన్నారు.

ఈవిఎం యంత్రాల పై అనవసరపు వదంతులు, అపోహలు ప్రచారం అవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకత తీసుకోని వచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని, ఏ ఈవీఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ మాత్రమే నిర్దేశిస్తుందన్నారు. అభ్యర్థులు నామినేషన్స్ దాఖాలు చేసేటప్పుడు ఫామ్ 26 ని జాగ్రత్త గా నింపాలని అన్నారు.

దరఖాస్తులోపేర్కొన్న ఖాళీలను పూర్తిగా నింపాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నూతన ఓటరు నమోదు గడువు అక్టోబర్ 30 వరకు నిర్దేశించిందని, ఓటరు జాబితా లో పేరు నమోదు కాని అర్హులు ఉంటే వెంటనే పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ , అర్.డి. ఓ. రమేష్, బి ఆర్ ఎస్ నుంచి ఏనుగుల రాంప్రసాద్, తెలుగుదేశం నుంచి కుసుమ శ్యామ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-సుబేదారి



కలెక్టర్ సిక్త పట్నాయక్ శుక్రవారం కలెక్టరేట్‌లో గల కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. టోల్ ఫ్రీ, సీ-విజిల్, పని తీరును పరిశీలించారు. రికార్డు లను పరిశీంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంబంధిత ఫిర్యాదుల కొరకు కంట్రోల్ రూమ్‌తోపాటు, టోల్ ఫ్రీనెంబర్ 18004251816 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఫిర్యాదులను ప్రజల 1950 టోల్ ఫ్రీనెంబర్ ద్వారా, సివిజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. కలెక్టరే ట్‌లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. సి విజల్ యాప్‌లో లైవ్ వీడియో అప్‌లోడ్ చేసిన 100నిమిషాల గడువులోపు, అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్య లు తీసుకుంటారన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 39 ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

- **ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

నవతెలంగాణ-సుబేదారి



ప్రస్తుత సమాజంలో నేటి యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకో వాలని ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలకు ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. యువతలో క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని, మారుతున్న సమాజంలో యువత అలవాట్లు, మార్పులు వస్తున్నాయని, శారీరకమైన శ్రమ లేకపోవడంతో తొందరగా అనారోగ్యాల పాలవుతున్నారని, శరీరానికి వ్యాయామ అవసరమని, అందుకొరకు క్రీడల అవసరం ఎంతో ఉంటుందని, క్రీడలతో ఆరోగ్యాన్ని శరీరాన్ని రోగాలబారిన నుండి కాపాడుకోవచ్చని, క్రీడలతో యువకులకు మంచి గుర్తింపు వస్తుందని, క్రీడలలో ఓడిపోతే నిరుత్సాహానికి గురి కావద్దని దాన్ని స్ఫూర్తిగా తీసుకొని, లక్ష్యం సాధించేంతవరకు నిరంతరం శ్రమించాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యా న్ని సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, జేఏసీ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి,సముద్రాల అనిల్, శివరాత్రి కరుణాకర్, వంగల ప్రణయ్, ఎనగంటి రామకష్ణ, కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : చల్లా

నవతెలంగాణ-ఆత్మకూర్



బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల,నాయకుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటు అండగా ఉంటామని పరకాల సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఏరుకొండ వెంకటలక్ష్మి, ము నిగంటి భాగ్యలక్ష్మి,ఎండీ సాదిక్,బాచి,పానకాని స్వామి, పాయిరాల సమ్మక్క,బయ్య సాంబయ్య వివిధ కారణాలతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆత్మకూర్ కి చేరుకొని మతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ కుటుంబాలకు అండగా ఉంటు ఆర్థికంగా ఆదుకుంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తల కుటుంబాల కష్టసుఖాలలో పాలుపంచుకొని ఆర్థికంగా ఆదుకొని అండగా ఉంటానని అన్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చిన 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయడమే నా ధ్యేయంగా పెట్టుకున్నానని అన్నారు.ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి,జడ్పీటీసీ రాధికరాజు,రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ సర్పంచ్ కానుగంటి సంపత్, గ్రామ అధ్యక్షకార్యదర్శి పాపని రవీందర్,రేవూరి ప్రవీణ్ రెడ్డి, భాషబోయిన పైడి, అంకుస్ తదితరులు ఉన్నారు.

ఇందిర గెలుపు కోసం పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని స్టేషన్ ఘనపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని సింగపురం ఇందిరా భారీ విజయం సాధించాలని కోరుతూ శుక్రవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందిర ఆదేశాల మేరకు చీటూరు గ్రామంలో సోనియా గాంధీ ప్రవేశ పెట్టినా 6 గ్యారెంటీ పథకాలను గడప గడపకు కాంగ్రెస్ పథకాలను మండల మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి వివరించారు. అలాగే స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిరా భారీ మెజారిటీతో గెలుపొందాలని దుర్గమ్మకుపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐల మల్లేశం, ప్రభాకర్, రాజారవీందర్ రెడ్డితో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, టీడీపీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం కొత్తపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో పాటుగా పార్టీ అభ్యర్థి పై నమ్మకంతో శుక్రవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అధ్వర్యంలో పార్టీలో చేరిన టీడీపీకి చెందిన మంతెన కిష్టయ్య, కాంగ్రెస్‌కి చెందిన గర్వందుల ప్రభాకర్, జనగాం బుచ్చమ్మ వారితో పాటుగా యువత 40 మందికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగ స్రవంతి నాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షులు జగ్గిలపురం యాదగిరి, మాజీ సర్పంచ్ వంగ శ్రీనివాస్, గాదపక విష్ణు, జనగాం యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలకు అన్నీ సిద్ధం : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు పూర్తి చేశామని, ఎన్నికల విధులకు సంబంధించిన కేటాయించిన సిబ్బంది వివరాలు నమోదు చేసి ఆదేశాలు జారీ చేసి శిక్షణను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరం నుండి ఆయన ఎన్నికల సహాయ అధికారి సుహాసిని, సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రటరీ లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన సభ ఎన్నికలకు సంబంధించి సిబ్బందికి విధులు కేటాయించామని, ప్రదేశాలు సూచించామని, ప్రింటింగ్ అధికారులకుకు, మాస్టర్స్ శిక్షణను ఇప్పించామని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచామని చెప్పారు. ఎన్నికల సిబ్బంది శిక్షణ నిమిత్తం ఈవిఎం గోడౌన్‌లో నుండి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ రవి, బిజెపి విజయ్‌కుమార్, సీపీఎం విజేందర్, బిఆర్ఎస్ రావెల రవి, టిడిపి సీస శ్రీధర్ గౌడ్, కుమార్ సమక్షంలో ఈవిఎంలు, వివి ప్యాట్‌లు తీశామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సమాచార వైజ్ఞానిక అధికారి రాం ప్రసాద్, ఎన్నికల నోడల్ అధికారులు రాము, ఇస్మాయిల్, దుర్గారావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సుడిగాలి పర్యటన చేసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ అభ్యర్థిగా చెబుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. మల్కపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ శంకర్ నాయక్, బానోతు సిద్దులు నాయక్, అరూరి అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ బానోతు బాలు బాలు నాయక్, బానోతు పీర్యా నాయక్ తదితరులు పార్టీలో చేరారు. అనంతరం తరిగొప్పుల మండలంలో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగామ మండలం గోపిరాజుపల్లి గ్రామంతో పాటు జనగామ పట్టణంలో గడప గడలపకు ఆరు సూత్రాల పథకాలను జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరతో పాటు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పర్యవేక్షకురాలు శారద, 6 వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, నాయకురాళ్ళు సక్కుబాయి, కూకట్ల సుజాత పాల్గొన్నారు.

ఝాన్సీ రెడ్డి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన మచ్చ ఎల్లమ్మ డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా కింద పడిపోయి కాలు ఫ్యాక్చర్ కాగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మానవతా ధృక్పథంతో చికిత్స చేయించి ఆ కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు నెమరుగమ్ముల వెంగళరావు మాట్లాడుతూ పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీరెడ్డి అత్యధిక మెజార్టీ సాధించి హ్యాట్రిక్ సాధించడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులకు ఇప్పటికే వారి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమనర్సయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బిక్షపతి, మొండ్రాయి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ మల్లేష్, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, మండల ఉపాధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మీ సేవకుడిగా రావాలని దీవించండి


- కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలందరి మన్ననలతో ఈ స్థాయిలో ఉండి, నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరి మీ సేవకుడిగా రావాలని అందరూ దీవించాలని కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య కోరారు. నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన పాస్టర్స్, క్రైస్తవ ఐక్య ప్రార్ధన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కావ్య మాట్లాడుతూ ప్రజలకిచ్చిన మాటలల్లో ఏదైనా చెప్పడం కంటే ఆ పని చేయడం నాన్నగారికి ఎంతో ఇష్టమని అన్నారు. కొంత అనారోగ్య కారణంతో హాజరు కాలేదని, తద్వారా ఈ అవకాశం తనకు వచ్చిందని పేర్కొన్నారు. 2వేల నోట్ల రద్దుతో సామాన్యుడే ప్రశాంతంగా ఉన్నారని, ధనికులు మాత్రమే ఆందోళన చెందారని, నీతి, నిజాయితీగా బతికితేనే మనిషి ప్రశాంతతగా జీవించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు సేవ చేసే అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షించారు. మొదటిసారి నియోజక వర్గ కేంద్రంలో దైవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దాసరి క్రీస్తు దాసు, ఎంపిటిసి బూర్ల లతా శంకర్, తమ్మడపల్లి సర్పంచ్ అనితాబాబు, సీనియర్ నాయకులు నీల గట్టయ్య, దైవ సేవకులు బాలస్వామి,జాన్ బన్నీ, దేవవరం, బూర్ల శ్రీను, రాజు, కడియం యువసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి కడియంను కలిసిన శ్రీవారి

నవతెలంగాణ లింగాలఘనపురం



బీఆర్ఎస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సిఎం కేసిఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న శుభ సందర్భంగా వారిని యూత్ మండల అధ్యక్షుడు గట్టగల్ల శ్రీవారి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

సీపీఎం బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్

సీపీఎం పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ మండల కమిటీ సమావేశం కాట సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాపర్తి రాజు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యల పరిష్కారంకై అనునిత్యం ప్రజా ఉద్యమాలు సీపీఎం నిర్వహిస్తుందని, రాజకీయ వైఖరితో పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేపడుతుందని, పాలకవర్గాల తప్పుడు విధా



నాలను ప్రజలలో ఎండగడుతూ దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించాలని పోరాడుతున్నామని తెలిపారు. పెరిగిన ధరలను నియంత్రించాలని సామాన్యులకు అందుబాటులో నిత్యావసర సరుకుల ధరలు ఉండేల చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు, కార్మిక ఉద్యోగ, మహిళలు, కూలీలు, విద్యార్థులు, యువజనులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వృత్తిదారుల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, జిల్లా మండల కమిటీ సభ్యులు ఎండి షబానా, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్ యాతం సమ్మయ్య నక్క యాకయ్య, సాకి నర్సింగం, ఎర్ర రవి తదితరులు పాల్గొన్నారు.



1922లోనే తెలుగు తొలి దినపత్రిక

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన ఒద్దిరాజు సోదరులు రాఘవ రంగారావు, సీతా రామచందర్ రావు 1922లోనే ఇక్కడి నుంచి తెలుగు తొలి దినపత్రికను ప్రారంభించారు. వీరు సైకిల్ పై ఇతర ప్రాంతాలకు వెళ్లి పత్రికలు పంచేవారు. ఇనుగుర్తి గ్రామం వాలీబాల్‌కు పేరుగాంచింది. గ్రామానికి చెందిన కన్న వెంకటనారాయణ ఇండియన్ వాలీబాల్ టీం కెప్టెన్‌గా వ్యవహరించారు. ఎంతో మంది క్రీడాకారులు వాలీబాల్ క్రీడా ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గ్రామానికి చెందిన వద్దిరాజు నారాయణ ఊరిలో 1969 లోనే రైస్ మిల్ ఏర్పాటు చేశారు. ఆయన కొడుకులు కిషన్, దేవేందర్, రవిచంద్ర, వెంకటేశ్వర్లు తండ్రి స్థాపించిన మిల్లులో వ్యాపార మెలుకవలు నేర్చుకొని గ్రానైట్ రంగంలోకి అడుగు పెట్టారు. వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో క్వారీ గ్రానైట్ పరిశ్రమలను నెలకొల్పి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.గాయత్రి రవి సేవలను గుర్తించిన సీఎం కేసీఆర్ ఆయనను రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేశారు.

కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

రాబోయే ఎన్నికల్లో మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదెల్లా యాదవ రెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్ అన్నారు. మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో శుక్రవారం ఆయన సొంత నివాసంలో కాంగ్రెస్ మండల కమిటీని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ గడ్డపై జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలం సిద్ధంగా ఉన్నామని, కాంగ్రెస్‌లో వర్గం విభేదాలు, గ్రూపు రాజకీయాలు లేవని ఒకటే పార్టీ ఒకటే గుర్తు అది కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు అని తెలిపారు. అధిష్టానం మహబూబాబాద్ నియోజకవర్గానికి ఎవరికి టిక్కెట్టు ఇచ్చిన వారిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కొంతమంది వివిధ పార్టీల నేతలు వేరే పార్టీలకు పోతారని అనటంలో వాస్తవం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సాలుగు పూర్ణచందర్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు జగ్జీవన్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు తూళ్ళ ప్రణయ్ కుమార్, మైనార్టీ మండల అధ్యక్షుడు మౌలానా కిషన్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక ...

నూతన మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమ్మరికుంట్ల మౌనేందర్, సుభాన్, యాకూబ్, నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా లింగంపల్లి సోమయ్య, నిరుటి అనంతరెడ్డి, గడ్డం అరుణ్ కుమార్, పెరుమాండ్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శులుగా జి.నరేష్, వి.అశోక్, మంద రవి, బండి గుట్టయ్య, జి.శ్రీను, సహాయ కార్యదర్శులుగా అయ్యావుల బిక్షం కిషన్ నాయక్,నలమాస అశోక్ మల్లారెడ్డి, ప్రచార కార్యదర్శిగా బండారు మల్లయ్య, బి.సంతోష్, కత్తుల కృష్ణ మౌలానా, కోశాధికారిగా గుండెపాక ప్రశాంత్, అధికార ప్రతినిధిగా మట్టా వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శిరీషతో పాటు కొంతమందిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ నాయకులు సలగు పూర్ణచందర్, కొక్కు జగ్జీవన్ రావు మౌలానా, నాయకులు మల్లేష, గంజి గోవర్ధన్, కోక్కు జగ్జీవన్, ఈసంపల్లి వెంకట్, యసం యాకన్న మౌలానా, రత్నపురం యాకయ్య, పిట్టల మురళి, కొప్పు జనార్ధన్, మల్లయ్య, ఈసంపల్లి వెంకటేష్,గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా గులాబీ జెండా..!

- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

నవతెలంగాణ-బయ్యారం

గులాబీ జెండా పేద ప్రజలకు అండగా నిలబడుతుందని ఇల్లందు ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్ నందు జరిగిన మండల నాయకుల కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లందులో నవంబర్ 1న జరిగే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇల్లందు నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు 90శాతానికి పైగా బీఆర్ఎస్‌లోనే ఉన్నారని అన్నారు. ఈ రోజున 1800 కోట్లతో ఇల్లందు నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ఉంచామని, ఇల్లందు ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి బస్సు డిపోను సీఎం కేసీఆర్ సహకారంతో తెచ్చుకున్నామని, సీతారామ ప్రాజెక్ట్ సర్వే పూర్తి చేసుకుని ప్రస్తుత సీతారామ ప్రాజెక్టు పనుల కోసం సీఎం కేసీఆర్ 3320 కోట్లు మంజూరు చేశారన్నారు. అభివృద్ధిని స్వాగతించాల్సింది పోయి కొంతమంది స్వార్థ పూరిత రాజకీయాలకు తెరలేపటం శోచనీయమన్నారు. పదవిపోయి నిరాశగా ఉంటున్న కోరం కనకయ్యకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇచ్చి సన్మానిస్తే, ప్రతిష్ట కల్పించిన పార్టీకే అప్రతిష్ట పాలు చేయడం విచారకరమన్నారు. సీఎం కేసీఆర్ బీఫామ్ ఇస్తే ఆయనను గెలిపిం



చుకునేందుకు నేను ప్రతి గ్రామంలోని ఇంటింటికి తిరిగి స్వయంగా ప్రచారం చేసి ఆయన గెలుపుకు ప్రధాన పాత్ర పోషించానన్నారు. తప్పకుండా రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం వారికి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు బానోతు మురళీకృష్ణ, రైతు బంధు మండల సమన్వయ సమితి అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, మండల అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ ఏనుగుల ఐలయ్య, బానోతు శ్రీను నాయక్, మండల కోఆర్డినేటర్ రాయల రాజేష్, మండల నాయకులు ఇస్లావత్ వీరన్న, బానోత్ లక్ష్మణ్ నాయక్, తొట్టి కృష్ణ, అనిల్, వెంకటపతి, ఇరుప బాబు, చెరుకుపల్లి రవి, రాము, గట్టు రమేష్, పిట్టల వీరన్న, గంగావత్ సురేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గంగా కావేరి సీడ్స్ రైతు ప్రదర్శన క్షేత్రం

నవతెలంగాణ-గంగారం

మండలంలోని తిరుమలగండి గ్రామంలో మొక్కజొన్న పంట ప్రదర్శన క్షేత్రం గంగా కావేరి సీడ్స్ వారి ఆధ్వర్యంలో జికె (3122) మొక్కజొన్న పంటపై శుక్రవారం ప్రదర్శన క్షేత నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ఏరియా మేనేజర్ మధుకృష్ణ మాట్లాడుతూ జికె. 3122 మొక్కజొన్న రకం వర్షాకాలం, యాసంగికి అనుకూలమైన విత్తనంగా పేర్కొనబడిందని, పలురకాల తెగుళ్ళను తట్టుకునే శక్తి ఉందని, నారింజ రంగు కలిగి సన్నటి బెండుతో ఉంటుందన్నారు. ఇతర రకాలతో పోలిస్తే అధిక దిగుబడి ఉంటుందని తెలిపారు. గ్రామానికి చెందిన రైతు తాటి మహేష్ పొలంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతు మహేష్ మాట్లాడుతూ మన భూములకు నీటి ఎద్దడిని తట్టుకొని అధిక దిగుబడి వస్తుందని ఆశిస్తున్నానని, గంగా కావేరి సీడ్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడ, గంగారాం మండల చుట్టుపక్కల గ్రామాల నుండి120 మంది రైతులు పాల్గొన్నారు. ఈ క్షేత్ర ప్రదర్శనల్లో కొత్తగూడ, గంగారం డిస్ట్రిబ్యూటర్ నాగేంద్ర ఏజెన్సీస్ పబ్బ శ్రీనివాస్, రామారావు, డీలర్ ఓం సతీష్ రవి, సురేష్, ఏరియా మేనేజర్ మధుకృష్ణ, టెర్రిట్టరీ మేనేజర్ శంకర్, కంపెనీ ప్రతినిధి మహేందర్ పాల్గొన్నారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని పడమటి గూడెం పాఠశాల ఆవరణ ముందు దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఏడవ రోజు సందర్భంగా దుర్గాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రోజు ఒక రూపంలో అమ్మవారి దర్శనం ఇస్తున్నాడంతో భక్తుల పెద్ద ఎత్తున తరలి వచ్చి రాత్రి 12 గంటల వరకు మహిళల కోలాటాలు నడుమ అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన కమిటీ సభ్యులు భక్తితో విలువలతో కూడిన చదువు ఎంతో ముఖ్యమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చిమ్ముల సాయిరెడ్డి, చిర్ర సతీష్ గౌడ్, కనకాచారి, వెంకన్న, ఉప్పలయ్య, లింగారెడ్డి, వెంకటరెడ్డి, మంచాల శ్రీశైలం, కొమ్ము అనిల్, యాకన్న, అలవాల కుమార్, అలవాల యాకన్న, మంచాల కొమురయ్య, వీరగాని ఉమేష్, దాస రోజు సాయి, జక్కి ఏక సాయిలు, చిలువేరు కరుణాకర్, మధు, రామ్ రెడ్డి, సందీప్, అశోక్, చిన్న యాకన్న, లచ్చయ్య, రవి, శ్రీకాంత్, నవీన్, సోమిరెడ్డి, మహేష్, ఏక సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ ఆరు పథకాలుపై ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘనపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గారెంటీ పథకాలను గడప గడుపకు కాంగ్రెస్ పార్టీ పథకాలు వివరించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్,క్లస్టర్ ఇంచార్జ్ దామెర నాగరాజు లింగాలఘుణపురం ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, సీనియర్ నాయకులు రామలింగం, మారబోయిన ఉప్పలయ్య కడకంచి గట్టయ్యనల్ల అబ్బసాయిలు, సమ్మెట శ్రీనివాస్, తుపాకుల వెంకటేష్,శివరాత్రి ఎల్లయ్య,మారబోయిన సత్తయ్య గ్రామ ఉపాధ్య క్షులు బొజ్జం లక్ష్మణ్, మాచర్ల మహేందర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ కిరణ్, దామెర నవీన్, నల్ల కృష్ణ, మామిడాల కరుణాకర్, మాటూరి రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలకుర్తి బీజేపీలో టికెట్ల కయ్యం

- పోటా పోటీగా ప్రచారాలు
- తెరపైకి మాజీ సైనిక వైద్యాధికారి
- అయోమయంలో బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి బీజేపీలో టికెట్ల కయ్యం మొదలైంది. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే వారు దరఖాస్తులు చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రకటించడంతో పాలకుర్తి నియోజకవర్గంలోని ఏడుగురు ఆశావాహులతో పాటు 23 మంది దరఖాస్తులు చేసుకున్నారు. నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, దేవరుప్పుల మండలానికి చెందిన లేగ రామ్మోహన్ రెడ్డి, దుబ్బ రాజశేఖర్ గౌడ్, కొడకండ్ల మండలానికి చెందిన మేడపల్లి సోమన్న, తొర్రూరు మండలానికి చెందిన పెదగాని సోమయ్య, పెదగాని కళావతి, రాయపర్తి మండలానికి చెందిన కర్ర శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పాకనాటి దామోదర్ రెడ్డిలతో పాటు మరో 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తులు చేసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న ఏడుగురిలో మండలానికి ఒకరు ఉండడం విశేషం. గొర్రె తోక బెత్తెడు అన్న చందంగా బీజేపీ పరిస్థితి నియోజకవర్గంలో దాపురించింది. బీజేపీలో అభ్యర్థుల జాబితా వెలువడక ముందే దరఖాస్తులు చేసుకున్న ఆశావాహులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. గత ఐదు సంవత్సరా లుగా పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలు నాయకుల తీరుతో అసంతృప్తికి గురవుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ నుండి టికెట్ల కోసం 23 మంది దరఖాస్తులు చేసుకోగా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్యాన్ మాచర్ల బిక్షపతి తెరపైకి వస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. టికెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూనే కుల సమీకరణలు చేస్తున్నారనే ప్రచారం సాగుతుంది. ఎమ్మెల్యే అభ్యర్థి కోసం దరఖాస్తులు చేసుకున్న 23 మందిలో కయ్యం మొదలైందనే ప్రచారం జరుగుతుంది.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-బచ్చన్నపేట



పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కంకల సతీష్ కుమార్ సెంట్రల్ ఎంక్విర్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) సాఫ్ట్వేర్ సహాయంతో పోయిన ఫోను గుర్తించి ఆ ఫోనును సంబంధిత వ్యక్తి వద్ద తీసుకొని ఫిర్యాదు చేసిన ఆలింపుర్‌కు చెందిన మహమ్మద్ మసూద్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్‌ను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్‌లో వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న వ్యక్తి మహమ్మద్ మసూద్ మాట్లాడుతూ పోలీసులు ఆధునిక సాంకేతికతతో తన ఫోను తణుకు అప్పగించడంతో ఎస్సై శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జ్యోతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి, అలాగే కుటుంబ సభ్యులకు వివరిస్తే జన గామ గడ్డపై బిజెపి జండా ఎగరడం ఖాయమని జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి, ఉపాధ్యక్షులు బేజాడి బీరప్పలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం నుండి బూతు స్థాయి కార్యకర్త బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడపకు వివరిస్తే జనగామ గడ్డపై బిజెపి ఎమ్మెల్యేను గెలిపించుకోవడం సులభతరమన్నారు. ఈ కార్యక్రమంలో మండలాఅధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నాగేష్, సందెల రాము, చిమ్ముల నరేందర్ రెడ్డి,జూకంటి గణేష్, పురాణం రాంబాబు, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేసేనే భవిష్యత్ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా భారాస కార్యాలయంలో మహబూబాబాద్ మండల బూత్ స్థాయి కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశామని, ముచ్చటగా మూడో సారి సీఎం కెసిఆర్‌నీ సీఎం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భారాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా కేంద్రాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-గార్ల



నాటు సారా తయారీ కేంద్రాలపై దాడలు నిర్వహించి నాటు సారాను స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శేరిపురం పంచాయతీ మర్రిగూడెం తండాకు చెందిన గుగులోత్ భద్రు అనే వ్యక్తి నాటు సారాను తయారీ చేస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి గుడుంబాను స్వాధీనం చేసుకుని భద్రు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

31 అక్టోబర్ వరకు ఓటు నమోదు

- దివ్యాంగులు, వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్
- 773 పోలింగ్ కేంద్రాలు 42 మంది సిబ్బంది
- 278 కేసులలో 14 28 మంది బైండ్ ఓవర్
- 27 లక్షల రూపాయల నగదు సీజ్
- ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా సమాయత్తం
- కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రాంసింగ్ వెల్లడి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రాబోయే సాధారణ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీగా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె శశాంక, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లోని మీడియా సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అన్ని రంగాల వారీగా అధికారులు సిబ్బందిని సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 31 అక్టోబర్ వరకు నూతనంగా ఓటు నమోదు చేసుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే ఓటు నమోదు అయిన ఓటర్లు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి బిఎల్ఓను కలిసి తన ఓటును సరిచూసుకోవాలని, పోలింగ్ బూత్‌ను ఐడెంటిఫై చేసుకోవాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా నోడల్ అధికారిని డోర్నకల్ వేరువేరుగా నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా మద్యం డబ్బును అక్రమ రవాణాను నిరోధించడానికి చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఈవీఎంలను సిద్ధం చేశామని సిబ్బందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ సంబంధించి అక్రమాలు జరిగినట్లయితే ఫిర్యాదు చేయడానికి ఏర్పాటు చేసిన సి-విజిల్‌కు 8 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. బాధ్యతాయుతమైన ఓటర్లు అక్రమాలు జరిగినట్లయితే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వెంటనే చర్య తీసు ఉంటామని, అవసరమైతే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహబూబాబాద్ డోర్నకల్ రెండు నియోజకవర్గాలకు సంబంధించి 539 పోలింగ్ కేంద్రాలు ఉండగా జిల్లా వ్యాప్తంగా 773 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ లిస్టులో అంగవైకల్యంగా నమోదైన వారికి అలాగే 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం ఇస్తున్నామని వారికి నంబరు ఒకటో తేదీ నాటికి పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేస్తామని నవంబర్ మొదటి వారంలో తిరిగి తీసుకుంటామని తెలిపారు. సదరు వృద్ధులు, దివ్యాంగులు అందుబాటు లేకపోతే అవసరమైతే మూడుసార్లు బిఎల్వోలు ఇంటికి వెళ్లి చేతికి పత్రాలు ఇచ్చి ఎకనాలమెంట్ తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన అక్టోబర్ 19 నుండి 3,49,000 విలువైన నల్లబెల్లం, ఎన్నికల నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయడం కోసం జిల్లా వ్యాప్తంగా 278 కేసులలో 1428 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 19లక్షల రూపాయల విలువైన మద్యంసీజ్ చేసినట్లు తెలిపారు.అలాగే 349 వేల రూపాయల విలువైన నల్ల బెల్లాన్ని 42 వేల 600 రూపాయల 42 వేల రూపాయల విలువైన పట్టికను, ఎనిమిది లక్షల 12 వేల రూపాయల విలువైన ఎండు గంజాయి, 61 క్వింటాల బియ్యంను 87 వేల రూపాయల విలువైన వెండి బంగారంతోపాటు తొమ్మిది కేసులలో 27 లక్షల ముప్పై ఏడు వేల రూపాయల విలువైన నగదును సీజ్ చేసినట్లు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ గండి మహేష్, సువర్ణల కుమార్తె వివాహం శుక్రవారం కోదాడలో శ్రీ బాలాజీ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ వేడుకలకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బీఆర్ఎస్ యువనేత డిఎస్ రవిచంద్ర,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్, నాయకులు గండి పుల్లయ్య, భార్గవ్, చినగంటి రాములు పాల్గొన్నారు.



దుర్గాదేవి మండపం వద్ద అన్న సంతర్పణ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు కొలువుదీరిన శ్రీ దుర్గాదేవీ అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ తగు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ అన్న సంతర్పణలో మండలంలోని మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ పరిశీలించారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన తహసిల్దార్ రమాదేవితో కలిసి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను కలియ తిరిగి పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చే ఓటర్లకు, పనిచేసేందుకు వచ్చే ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట అధికారులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామానికి చెందిన ఆకుల శ్రీను ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. రైతు బీమా ఇతర సౌకర్యాలు అందే విధంగా చూస్తామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ నాయకులు బోలగాని శ్రీనివాస్, మచ్చ మురళి, మతుని కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సోమయ్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వెలికట్ట గ్రామ పంచాయితీ పరిధిలో పాలకేంద్రం సమీపంలో ఉన్న రెడ్డి హోటల్ నిర్వాహకుడు కె.వెంకటరెడ్డి, బజాజ్ షోరూం నిర్వాహకులు కొణతం కోటిరెడ్డిల తండ్రి కొణతం జగ్గారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తొర్రూరు మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నె సోమయ్య శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా వెలికట్ట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్‌లు సందర్శించి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్నె మహేష్, కాంగ్రెస్ మండల యూత్ నాయకులు వీరమనేని రాజు, గ్రామ యూత్ అధ్యక్షులు వీరంనేని రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దు కొమురెల్లి, సాయి వెంకటేష్ పాల్గొన్నారు.

30 వేల రూపాయల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మూడ్ శ్రీను అనారోగ్యంతో బాధ పడుతుండగా మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన ఇన్‌కమ్ ట్యాక్స్ విశ్రాంత ఉద్యోగి గంగావత్ రాంసింగ్ శుక్రవారం పరామర్శించి 30 వేల రూపాయలను అందించి ఔదార్యం చాటుకున్నారు. రాం సింగ్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, విద్యార్థులపై చదువులకు అవసరమైన సహకారాలు, పేదరికంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలను ఆదుకుంటూ సేవలు చేస్తున్నారు.

పార్టీలు మారే వ్యక్తులను ఎన్నికల్లో ఓడించాలి

- బానోత్ సుజాత మంగిలాల్

నవతెలంగాణ-గార్ల



నియోజక వర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజలకు అన్ని రకాలుగా సేవలు అందించాలని ఎన్నో ఆశలతో గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు రాజకీయ పార్టీల నాయకులను గెలిపిస్తే ఓటు వేసిన ప్రజల అంక్షాలను వమ్ము చేస్తూ పార్టీలు మారే వ్యక్తులను రానున్న ఎన్నికలలో ఓడించాలని తెలంగాణ వైఎస్ఆర్ నియోజకవర్గ నాయకురాలు బానోత్ సుజాత మంగిలాల్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్‌టిపి పార్టీ కార్యాలయాన్ని స్థానిక పోస్టు ఆఫీస్ కార్యాలయం రోడ్డులో శుక్రవారం అ పార్టీ నాయకురాలు సుజాత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని వనరులు ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వలన ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా ఉండి అనేక విధాలుగా వెనుకబడి ఉందని మండిపడ్డారు. గత పదేళ్ళలో ఉద్యోగ నోటిఫికేషన్‌లు లేక నిరుద్యోగ యువత నిరుత్సాహంతో ఉన్నారని, గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే ప్రజలకు దిక్కుగా మారాయని చెప్పారు. గెలిచగా స్వలాభం కోసం అధికార పార్టీలోకి వెళ్ళే వారికంటే ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారిని ప్రజలు గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలపై అవగాహన కలిగిన తనకు వైఎస్ఆర్ టిపి పార్టీ తరపున పోటీచేసే అవకాశం కల్పిస్తుందని నియోజక వర్గ ప్రజలు వైఎస్ఆర్ టిపి పార్టీని గెలిపిస్తే ప్రజలకు నిస్వార్ధంగా సేవలు చేస్తానని చెప్పారు. ముందుగా గార్ల పట్టణంలో అ పార్టీ శ్రేణులు బ్యాండ్ మేళాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాళోత్ భాను నాయక్,నాయకులు అజ్మీర బాలాజీ, పాప,బూర్క కాంతారావు,బాలాజీ, నజీర్ పాష, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చేయుత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

స్థానిక మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సంస్థ ఎండి రమేష్ అన్నారు. శుక్రవారం సంస్థ కార్యాలయంలో ఎండి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హెూటల్ మేనేజ్మెంట్‌లో సెంట్రర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ (సిడిఇ)10 పోస్టులు ఉన్నాయని అన్నారు. వీటికి విద్యార్హత ఏదైనా డిగ్రీ ఉండాలని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ శ్రీదేవి, రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర చారి, ప్రతినిధులు సురేష్, మహేష్, నాగరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. పూర్తివివరాలకు 9912478200లో సంప్రదించాలని తెలిపారు.



ఝాన్సీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు వీధుల్లో గడప గడపకు కాంగ్రెస్ ఆర్ గ్యారంటీ పథకాలపై ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, ఓటర్లు తమవైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, అనపురం వినోద్, మండల మహిళ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, కందుల యాకరాజు, నిమ్మల వీరన్న యాదవ్, సత్తిరెడ్డి, కుంభ మహేందర్, బెదుధ మంజుల, రాయపల్లి యాకయ్య శ్రీరామ్ సోమన్న, చిలుక వీరయ్య, బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.


కవి సమ్మేళనంలో పాల్గొనండి : శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

సద్దుల బతుకమ్మ, విజయ దశమి సందర్భంగా శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21న స్థానిక బ్యాంక్ కాలనిలో శ్రీ సాయి నిలయంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొని వారి కవితా గానం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం సంకెపల్లి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరుగుతుండగా ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, విశిష్ట అతిథిగా మాలే నాగేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా సంకెపల్లి కీర్తన రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని చేపూరి తండాలో చోటు చేసుకుంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేతావత్ రాములు (60) సాయంత్రం 4 గంటల ప్రాంతంలో మిరప చేనుకు నీళ్ల కట్టడానికి వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లాడు. కింద పడి ఉన్న విద్యుత్ వైర్లను తగిలిస్తుండగా వైర్లు ఊసి చాతి మీద పడడంతో విద్యుత్ ప్రమాదవశాత్తుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు అని తెలిపారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు చెన్నయ్య సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

అక్రమ వ్యాపారాలను నివారిద్దాం...

- మరిపెడ సీఐ ఎల్ రాజ్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ సర్కిల్ పరిధిలో అక్రమ వ్యాపారాలను నివారిస్తామని సీఐ లావుడ్య రాజు అన్నారు. శుక్రవారం పోలీస్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా వీరారం దంట్లకుంటతండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. ఈ దాడుల్లో 1500 లిటర్స్ వాష్, 50 కేజీల నల్ల బెల్లం, 5 కేజీల పట్టిక, 20 లీటర్ల గుడుంబా, మద్యంను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నిషేధిత పదార్థాలను అమ్మడం, కొనడం చట్ట వ్యతిరేకమైన చర్య అని తండావాసులకు అవగాహన కల్పించారు. ఈ దాడుల్లో మరిపెడ ఎస్సై దూలం పవన్ కుమార్, ఎక్సైజ్, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా బైరు శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా చిన్న నాగారం గ్రామానికి చెందిన బైరు శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కూరెల్లి సతీష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లికి వెన్నుపోటు పొడిచిన కేసీఆర్‌ను గద్దె దింపే దాకా మండల ప్రజలతో మమేకమై అధిక మెజార్టీతో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు ఇచ్చిన బాధ్యతలను పరిపూర్ణంగా నిర్వహిస్తానని అలాగే నా నియమాకానికి సహకరించిన జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్‌కు మండల,గ్రామ నాయకులకు పేరు పేరునా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ప్రదీప్ రెడ్డి

యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని దామరవంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవపెద్ది ప్రదీప్‌రెడ్డిని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తెలిపారు. ప్రదీప్ రెడ్డి గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ, గూడూరు మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన ప్రదీప్ రెడ్డిని గుర్తించి ఈ పదవి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని, నాకు ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా నాయకులకు,మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి సన్మానం...

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టె వెంకన్న,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి,జిల్లా నాయకులు అర్రెమ్ వీరస్వామి, మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్,గోపగాని మహేందర్, చీకటి శ్రీనివాస్,నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి హెచ్చు శివ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యం లక్ష్మీ నారాయణ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుదర్శన్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శులు నరేష్, కృష్ణ వివిధ గ్రామాల అధ్యక్షులు యాదవ రెడ్డి, కిషన్ రెడ్డి, రాజబాబు, భోజీ, వెంకట్ రెడ్డి, నాగరాజు,నవీన్ నియోజకవర్గ యూత్ కార్యదర్శి మాలు నాయక్, నియోజకవర్గ యూత్ సహాయ కార్యదర్శి ప్రశాంత్ నాయకులు వాగ్య ,నాగేష్, నరేష్,గ్రామ యూత్ అధ్యక్షులు కార్తీక్, మహేష్, బాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

◆ జీపీ కార్మికులకు అందిన జీతాలు

నవతెలంగాణ-మంగపేట


జీపీ కార్మికులకు జీతాల్లేవ్...

గడిచిన ఆరు నెలలుగా జీతాలు లేక అప్పుల పాలవుతున్న జీపీ కార్మికుల వేతన వెతలపై ఈ నెల 16న నవ తెలంగాణ దినపత్రికలో "జీపీ కార్మికులకు జీతాల్లేవ్" అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారుల నుండి స్పందన లభించింది. దసరా పండుగ నేపథ్యంలో వారం రోజుల్లో జీతాలు అందేలా కృషిచేస్తామని తెలిపిన ఎంపీఓ మమత మూడు రోజుల్లోనే జీపీ కార్మికుల ఖాతాల్లో వారికి బకాయి ఉన్న లెక్కల ప్రకారం వేతనాలను జమ చేశారు. మిగిలిన బకాయి జీతాలు కూడా త్వరలోనే వారికి అందేలా చూస్తా మని ఎంపీఓ మమత తెలిపారు. కాగా ఆరు నెలలుగా అందని జీతాల్లో కొంత పండగ సమయంలో తమకు అందడంతో మంగపేట గ్రామ పంచాయతీలో పని చేస్తున్న 12 మంది కార్మికులు నవ తెలంగాణకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు కథనం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

టీబీ బాధితులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ- ములుగు(కన్నాయిగూడెం)



ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పిహెచ్సి పరిధిలోగల 16 మంది టీబీ బాధితులకు వంట సామాగ్రి అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్అభినవ్ మాట్లాడుతూ ప్రతి టీబీ బాధితుడికి నెల వారి ఉచిత మందులతో పాటు బియ్యం, పప్పు, కోడి గుడ్లు, మంచి నూనె తదితర వంట సామాగ్రి అందిస్తున్నట్లు తెలిపారు. బాధితులు రోజు వారి మందులతో పాటు పౌష్టికహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్, ఎఎన్ఎమ్, ఆశాలు, స్టాప్ నర్సు లు తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో మహిళ ఓట్లే కీలకం ?

నవతెలంగాణ-మల్హర్‌రావు



మగువా..మగువా ఈ లోకానికి తెలుసా నీ విలువా. అన్న సినీ గేయాన్ని మగువా మగువా అభ్యర్థికి తెలుసా నీ విలువ అని మంథని నియోజకవర్గంలో పాడుకోవడం అతి శయోక్తి కాదేమోనిపిస్తోంది. ఎందుకంటే మంథని నియోజ కవర్గంలో సగానికిపైగా మహిళ ఓటర్లే ఉన్నారు. నియో జకవర్గంలో 9మండలాల్లోని గ్రామాల్లో, మండల కేంద్రాల్లో పురుషులను వెనక్కినెట్టి ఓటుహక్కులో ముందున్నారు. మంథని అభ్యర్థులు భవిత నారిమణుల చేతుల్లోనే ఉందని చెప్పడంలో సందేహం లేదు. ప్రతి మగాడి విజయం వెనుక ఓ మహిళ ఉందనట్లు, ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి విజయం వెనుక కచ్చితంగా మహిళ ఓటర్లు ఉంటారు. దీంతో మహిళ ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో రాజకీయ పార్టీ లు తలమునకలవుతున్నాయి.

51 శాతం మహిళలే...

ఈ నెల 4న అధికారులు ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం మంథని నియోజకవర్గంలో 2,30,,306 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,13,828 పురుషులు, 1,16,458మంది స్త్రీలు, 20మంది ఇతరులు ఉన్నారు. ఓటర్లలో మొత్తం 51శాతం మహిళలే ఉన్నారు. ఇక మండ లాలు, గ్రామాల్లో చూసినా మహిళలే ముందజలో ఉన్నారు. దీంతో అభ్యర్థుల భవిత మహిళ ఓటర్లతోపాటు యువత ఓటర్ల చేతిలోనే ఉంది.

పెరిగిన నూతన ఓటర్లు 23,591..

2014 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈ సారి భారీగా నూతన యువత ఓటర్లు పెరిగారు.ఇటీవల అధికారులు ప్రకటించిన తుది జాబితా లెక్కల ప్రకారం మంథని నియోజకవర్గంలో 23,591మంది యువత ఓటర్లు పెరిగినట్లు అధికారులు ప్రకటించారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో 2, 10,232 ఉండగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2,16,715 ఉండగా తాజాగా 2,30,306 ఉన్నట్లుగా తెలుస్తోంది.

ఓటర్లలో సైతన్యం రావాలి : చింతల తిరుమల, గృహిణి

ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో సమర్థుడైన నాయకుణ్ణి ఎన్నుకునేందుకు ఓటుహక్కు కల్పించింది.ఈ అవకాశాన్ని ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలి.మహిళలు ఓటు వేయడంలో చైతన్యం చూపాలి.

సద్వినియోగం చేసుకోవాలి : చొప్పరి లక్ష్మీ, గృహిణి

ప్రజాసమస్యలు పరిష్కరించే నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటుహక్కు వజ్రాయుధంలాంటిది.పోలింగ్ రోజున సెలవు రోజుగా భావించకుండా ఓటు వేయాలి.మహిళలు,పురుషులు ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి.



తెలంగాణ సంస్కృతీసాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ సంస్కృతీసాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్‌కు పండుగ శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్విఈఈపీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలకు ఓటు హక్కు గురించి అవగాహనా కల్పించామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ జ్ఞానేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేసిన మహిళా విభాగం అధ్యక్షురాలు, కార్యదర్శి, జిల్లా మహిళా ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న, ఆర్డిఓ కే సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిడబ్ల్యుఓ ప్రేమలత, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి పొలు రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య కార్యదర్శి మేఘన, తదితరులు పాల్గొన్నారు.



సంస్కృతీ,సాంప్రదాయాలు కాపాడుకోవాలి

◆ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతరంపై ఉందని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని వళ్లెంకుంట గ్రామంలో జంబూద్వీప శక్తి పీఠా పాలిట త్రిశక్తి పీఠ ఆలయంలో ప్రతిష్ఠాపించిన దుర్గామాతను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గడ్డం సతీష్ భవాని నిర్వహించిన రాజమాతంగి,రాజయోగ యాగంలో పాల్గొని మాట్లాడారు నేటి యువతరం చెడు మార్గాల వైపు పోకుండా నిష్ఠగా అమ్మవారి దీక్ష తీసుకుని సన్మార్గంలో నడువాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామాన్ని మంచి మార్గంలో నడిపించేలా యువత ఆలోచన చేయడం గొప్పదని, గ్రామాభివద్ధి కోసం తనవంతుసహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో యువత ముఖ్యపాత్ర పోషించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలి

◆ పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి


నవతెలంగాణ-మహాదేవపూర్



రాబోయే ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి బీఆర్ఎస్ మేనిఫెస్టో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల తెలంగాణలో చేసినట్టు చెప్పారు. బీఆర్ఎస మేని ఫెస్టోలో సబ్బండ వర్గాల అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ప్రజలందరూ మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, మంథని నియోజక వర్గంలో పుట్ట మధుకర్‌నుఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-మంగపేట



ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై రైతు మతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని కమలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కమలాపురం గ్రామానికి చెందిన దిడ్డి సాంబయ్య (59) అనే రైతు వ్యవసాయ పొలంలో ఫీజు పోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఫీజు వేయడానికి ట్రాన్సఫార్మర్ పైకి ఎక్కిన సాంబయ్య దాని పైనే ఉన్న 11కేవీ విద్యుత్ తీగలను గమనించక తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

మొదటి దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి

◆ అక్టోబర్ 30 వరకు నూతన ఓటర్ నమోదు గడువు

◆ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 317పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో 674బ్యాలెట్ యూనిట్లు, 528కంట్రోల్ యూనిట్లు, 516వీవీప్యాట్ అందుబాటులో ఉన్నాయన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అవసరం ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లకు 25శాతం, వీవీ ప్యాట్‌లు 40శాతం అదనంగా స్పెయిర్ కేటాయిస్తూ ర్యాండమైజేషన్ చేసామని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని స్ట్రాంగ్ రూం తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ పూర్తి : ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమావేశం మందిరంలో రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్నతో కలసి ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మన జిల్లాలో 609 బ్యాలెట్ యూనిట్లు, 499 కంట్రోల్ యూనిట్లు, 494 వివిప్యాట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అవసరం ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు కు 125, వివిప్యాట్‌లు 140 అదనంగా స్పెయిర్ కేటాయిస్తూ ర్యాండమైజేషన్ చేసామని అన్నారు. కలెక్టరేట్ ఏవో ప్రసాద్, తహసిల్దార్ విజయ భాస్కర్, రవీందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సూపరింటెండెంట్ సంధ్యారాణి, విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాది

◆ భూపాల్‌నగర్ రామచంద్రపురం తండావాసులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి హామీ

నవతెలంగాణ- ములుగు





గత 30 ఏండ్లుగా వివాదాస్పందంగా ఉన్న సుమారు 2000 ఎకరాలకు అర్హులైన వారందరికీ పట్టాలిపించే బాధ్యత తనదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గత రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే పట్టాలిప్పిస్తామని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. శుక్రవారం భూపాల్‌నగర్(పంది కుంట) రామచంద్రాపూర్, శివ తండా, మదునూరి తండా, గుత్తూరు తండా, కోడిశలకుంట, నిమ్మనగర్ గ్రామాల్లో ఆమె రెడ్ కో చైర్మన్ ఏరువ సతీశ్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో బతుకమ్మలు కోలాటాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఊరురా నాగజ్యోతి సైతం మహిళలతో కలిసి కోలాటం ఆడారు. ఈ సందర్భంగా నాగాజ్యోతి మాట్లాడుతూ వివాదాస్పద భూములకు పట్టాలిప్పించడంతో పాటు ఈ ఏరియా లోని గ్రామాలు, తండాలకు దేవాదుల పైప్ లైన్ నీటిని మళ్లించి చెరువులు నింపుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ రైతుబంధు, 24 గంటల కరెంటు అందిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల మేనిఫెస్టో సైతం రైతులకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా ఉందని తెలిపారు. అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇచ్చిన తర్వాతే తాను ఇల్లు కట్టుకుంటానని అన్నారు. అర్హులైన పేదలకు సౌభాగ్య లక్ష్మి ద్వారా ఇంటింటికి మూడువేల రూపాయల భృతి ప్రభుత్వం చెల్లించనున్నట్లు తెలిపారు. జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆశయ సాధన మేరకు మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని మండలాలకు దీటుగా మల్లంపల్లిని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వృధా చేసుకోవద్దని సూచించారు. తనను ఒక సారీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్క ఎలాంటి అభివృద్ధి చేయలేదని కేవలం సంపాదన కోసమే పని చేసిందన్నారు. మొదటి విడత దళితబంధులో అర్హుల నుంచి లక్షల రూపాయల వసూలు చేశారన్నారు. అయితే వారికి దళిత బంధు రాకపోవడంతో బాధితులు నిలదీస్తున్న పక్షంలో ఇటీవల మరణించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడికి డబ్బులు ఇచ్చామని తప్పించుకుంటున్నారని ఆరోపించారు. అవినీతి అక్రమాలు చేస్తూ అభివృద్ధి పక్కన పెట్టారని అన్నారు. సర్పంచ్ తుమ్మ జైపాల్, ఎంపీటీసీ లాలు, భానుచందర్, రూప్‌సింగ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-టేకుమట్ల



రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలందరూ పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఏంపెడు, వెల్లంపల్లి, దుబ్యాల, మందలోరిపల్లి, కుందనపల్లి, బండపల్లి, రాఘవరెడ్డిపేట, ఆరేపల్లి, గుమ్మడవెల్లి, సుబ్బక్క పల్లి, అంకుషాపూర్ సోమనపల్లి, టేకుమట్ల గ్రామాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనులను, బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్లలో చేసి చూపించిందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఎన్నికల అనంతరం ప్రతి సంక్షేమ పథకం కొనసాగుతుందని ఎవరు అధైర్య పడొద్దని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

రమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

◆ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ కోరారు.శుక్రవారం కారల్ మాక్స్ కాలనీలోని జిఎం కార్యాలయం దగ్గర దేవి నవరాత్రుల ఉత్సవముల సందర్భంగా జయశంకర్ జిల్లా గ్రంథాల చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, కమిటీ సభ్యులు మడికొండ రాకేష్,అజ్మీర అనిల్, అజ్మీర అరుణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసులు సుఖసంతోషాలతో ఆర్థిక అభివద్ధి సాధించాలని, భూపా లపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, యూత్ జిల్లా నాయకులు దేవర ముత్తు,శ్రీకాంత్ పటేల్, రాకేష్, సాయిరాంతోపాటు సుమారు 1500 మంది ప్రజలు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా పనిచేయాలి : జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత, పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్వ హించేలా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్‌ను సంద ర్శించి అక్కడ కేంద్ర సాయుధ పోలిస్ బలగాల కోసం ఏర్పాటు చేసిన వసతి స దుపాయాలను పరిశీలించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎస్సైలు, సీఐలు లు, పోలింగ్ కేంద్రాల సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, అప్రోచ్ రోడ్లు, ప్రహరీ, తాగునీరు, భద్రత, తదితర అంశాలపై పునర్ పరిశీలన చేయా లన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్ లైన్స్ ప్రకారం విధులు నిర్వ హించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని, గత చరిత్ర, ప్రస్తుత పరిస్థితులను అంచనా వేయాలని వేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎస్పి గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో శుక్రవారం మండ లంలోని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో నాగులమ్మ క్రాస్ నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వరకు ప్రధాన రహదారిపై విస్తతంగా తనిఖీలు చేపట్టారు.నిఘా పెంచడానికి నాగులమ్మ పోలీస్ స్టేషన్ మధ్యలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా పెంచారు.కోడ్ ఉల్లంఘన క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రధాన రహదారిపై వెళుతున్న ద్విచక్ర, ఇతర వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు పరిశీలించి వదిలేస్తు న్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూర్ పోలీసులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తుల పట్ల జాగ్రత్త ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ- కాటారం

రోజురోజుకు పెట్రేగి పోతున్న అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై అభినవ్ సూచించారు. శుక్రవారం మండలంలోని గట్లకుంట, కొత్తపల్లి తండాలలో కుటుంబ స్థావరాలపై దాడులు నిర్వహించారు. సుమారు 650 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా, గంజాయి పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం బస్సుల తనిఖీలు నిర్వహించారు. ఎస్సై అభినవ్ వెంట ఎక్సైజ్ శాఖ ఎస్సై గంగాధర్, ప్రొబెషనరీ ఎస్సై ప్రసాద్, సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గండ్ర యువసేన భూపాలపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా శంకర్

నవతెలంగాణ-రేగొండ



గండ్ర యువసేన భూపాలపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా గోరికొత్తపల్లి గ్రామానికి చెందిన నిమ్మల శంకర్ ను ఏకగ్రీవంగా నియమించినట్లు గండ్ర యువసేన భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు శంకర్‌ను ఉపాధ్యక్షులుగా నియమించినట్లు శ్రీనివాస్ పేర్కొ న్నారు. ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నిమ్మల శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి, జిల్లా, మండల నాయకులకు, ప్రజాప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శిగా అశోక్

నవతెలంగాణ -కాటారం



బీఆర్ఎస్ కాటారం యూత్ మండల ప్రధాన కార్యదర్శిగా గుండ్ల పెల్లి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులుగా కొడపర్తి రవిను మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్ నియమించారు. కాటారం మండల కేంద్రంలోని జడ్పీ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నియామక పత్రాలను జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ అందజేశారు. బీఆర్ఎస్ పటిష్టతకు, రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజ కవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



6గురు మిలీషియా సభ్యుల అరెస్ట్ : సీఐ

నవతెలంగాణ-వెంకటాపురం

మావోయిస్టు లకు సహకరిస్తున్న ఛత్తీస్‌ఘడ్ కు చెందిన 6గురు మిలీషియా సభ్యులను అరెస్ట్ చేశారు. శుక్రవారం స్థానిక పోలిస్‌స్టేషన్‌లో సీఐ బండారి కుమార్ వివరాలు వెల్లడించారు. మాండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆరుగురు వ్యక్తులు పోలీసులను చూసి పరిగేత్తేందుకు ప్రయత్నించగా వారిని వెంబడించి చేతిలో ఉన్న సంచిని తనిఖీ చేశారు. అందులో ప్రభుత్వ నిషేధిత పేలుడు పదార్థాలు, మావోయిస్టు కరపత్రాలను గుర్తించి విచారించారు. వారు చత్తీడ్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసురు బ్లాక్,పూజరికంకేర్ కు ఉట్లపల్లికి చెందిన అర్జున్,వీరయ్య, గోపి, రామయ్య, రమేష్, నగేష్‌లు గా గుర్తించారు. వారు కొంతకాలంగా సీపీఐ మావోయిస్టు పార్టీకి సహకరిస్తున్నట్లు తెలిపారు. అందులో నలుగురు గతంలో మావోయిస్టులకు సహకరిస్తున్న నేరంపై జైలుకు వెళ్లివచ్చారు. తిరిగి మావోయిస్టు పార్టీకి కొరియర్లుగా పనిచెస్తున్నారు. వారి నుండి 12 జిలిటెన్ స్టిక్స్, 2 డిటో నేటర్లు,బ్యాటరీ లు,ఎలక్ట్రికల్ వైర్, టిఫిన్ బాక్స్ లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ లోకి భారీగాచేరికలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవ్‌పూర్, మహా ముత్తారం పలిమెల మండలానికి చెందిన బీఆర్ఎస్ నేతలు శుక్రవారం వార్డ్ మెంబర్లు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల సీనియర్ కాంగ్రెస్ యూత్ నాయకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తరుణ్ మృతి బాధాకరం : దనసరి సూర్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మోట్లగూడెం గ్రామానికి చెందిన తరుణ్ రహ దారి ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అని ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క కుమారుడు సూర్య అన్నారు. శుక్రవారం మోట్లగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుసం కన్నయ్య సోదరుని కుమారుడు కురుసం తరుణ్ ఇటీవల రహదారి ప్రమాదంలో మతి చెందగా తరుణ్ కుటుంబాన్ని సూర్య పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం తరుణ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే తరుణ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సర్పంచ్ సనప సమ్మయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

జ్యోతక్క గెలుపు కోసం పని చేయాలి

- మాజీ జెడ్పీ చైర్మెన్ సాంబారి సమ్మారావు
- కేసీఆర్ పథకాలు ప్రజలకు శ్రీరామరక్ష
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడె నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు నియోజకవర్గ బీఆర్ఎస ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ జెడ్పీ చైర్మన్ తాడ్వాయి మండల ఇన్‌చార్జి సాంబారు సమ్మారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల, బూత్ కమిటీ అధ్యక్షుల, మండల ప్రజా ప్రతినిధుల, పార్టీ శ్రేణులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మారావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి గడపగడపకు తిరిగి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరించాలని సూచించారు. 100 ఓట్లకు ఒక ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. బడే నాగజ్యోతిని ఆశీర్వదిస్తే ఇప్పటి వరకు పదేళ్లలో జరిగిన అభివద్ధి ఒకవైపు, రాబోయే ఐదేళ్ల లో జరిగే అభివృద్ధి ఒకవైపు ఉంటుందని చెప్పారు. ప్రజలు, ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలకు ఆగం కావద్దని, అభివృద్ధిలో భాగం కావాలని సూచించారు. బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని తెలిపారు. కాలనాగు లాంటి కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదన్నారు. కేసీఆర్ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య, ఎంపీపీ గొంది వాణిశ్రీ, మాజీ జెడ్పీటీసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జీసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, నూశెట్టి రమేష్, బండారు చంద్రయ్య, ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ కుక్కల శ్రీను, సర్పంచులు పుల్లూరు గౌరమ్మ, గొంది శ్రీధర్, గుర్రం రమా



సమ్మిరెడ్డి, ఊకే మోహన్ రావు, నాయకులు పైడిపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికే ఓటు ప్రాధాన్యత కల్పించండి

గోవిందరావుపేట : పనిచేసేవారినే గుర్తించి ఓటు ప్రాధాన్యత కల్పించి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 100 ఓట్ల ఇన్ చార్జిల ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్ ఆధ్వర్యంలో కమ్మ కమ్యూనిటి



భవన్‌లో జరిగింది. బడే నాగజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్య కర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు. మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మరావు, ఎంపీటీసీలు ఆలూరి శ్రీనివాసరావు, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య తలసిల ప్రసాద్, పిన్నింటి మధుసూదన్ రెడి, రైతుబంధు గోవిందరావుపేట కోఆర్డినేటర్ ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్ ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెమలి బాలకష్ణ పథ్వీరాజ్ ఉట్ల, అధికార ప్రతినిధి భూ రెడ్డి మధు, పీఏసీఎస్ డైరెక్టర్ సూది రెడ్డి లక్ష్మారెడ్డి, మండల కో ఆప్షన్ బాబార్ రైతు కోఆర్డినేటర్ ఇంచార్జ్ భూక్య దేవా నాయక్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఎల్ చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....

బీఆర్ఎస్ మేనిఫెస్టోకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గంగాదేవి ఆలయంలో మంథని నియోజక వర్గ సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ మేనిఫెస్టోకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటి ఇంటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్కరి ప్రకాష్ మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో పుట్ట మధుకర్ గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా అందించే సేవలను ప్రతి గడపకు వివరించాలని అన్నారు. నియోజ వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, వార్డ్ సభ్యులు కదార్ల శంకర్, సీనియర్ నాయకులు మెరుగు లక్ష్మణ్, యూత్ ఆర్గనైజర్ చిలుక రమేష్, పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ తిప్పిరి రవి,నాయకులు పాల్గొన్నారు.

మహదేవపూర్ మండలంలోనిఎనక పల్లి గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమం ్రపారంభించారు. పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావుపాల్గొన్నారు.

దత్తాత్రేయ గుడిలో పూజలు

కాటారం : మండలంలోని ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ దేవాలయంలో బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రత్యేక పూజలు చేశారు. మంథని శాసనసభ నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి పుట్ట మధుకర్‌ను గెలిపించాలని మంథని నియోజకవర్గం యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలన మళ్లీ రావాలని పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నాయకులు కుమ్మరి అశోక్, వీరగొని కిరణ్ గౌడ్, ఏడుకొండలు, బోడ తిరుపతి, తులసి, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడికి ఒక్కసారి ఆశీర్వదించాలి

నవతెలంగాణ -మహాముత్తారం

మండల అభివృద్ధికి కృషిచేసి, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకు మండల ప్రజలు మన ప్రజా నాయకుడిని మద్దతు తెలిపి రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, మండల నాయకులు అన్నారు.మండల నాయకులు శుక్రవారం మహా ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను వివరించారు. గత నలభై ఏళ్ళు చేయని అభివద్ధిని పుట్ట మధు నాలుగేళ్లలో అభివద్ధి చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మందాల రాజిరెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు మార్క రాము గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, మాజీ ఎంపీపీ మెండా వెంకటస్వామి, మండల యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ నాయక్,మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్ ముదురుకోళ్ల రవి, కాటారం సబ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్ నాయక్, ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షులు, ధరంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టో పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మండలంలోని తాడిచెర్ల,ఎడ్లపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ సూర్య ప్రకాష్ రావు, పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ మండల అధ్యక్షులు తాజోద్దీన్, మండల మహిళ అధ్యక్షురాలు పంతకానీ చంద్రకళ, సర్పంచ్‌లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, భూత్ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రతులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

పలిమెల మండలం మోదేడు గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, మండల ప్రచారకమిటీ చైర్మన్ మట్టి సత్యం ఆధ్వర్యంలోశుక్రవారం బీఆర్ఎస్ సర్పంచులు,యువజన నాయకులు, సీనియర్ నాయకులు కలిసి గ్రామంలోని ఆంజనేయస్వామి సన్నిధిలో పూజ అనంతరం మేనిఫెస్టో ప్రతులను నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాజి తిరుపతి మాట్లాడుతూ... మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని ప్రజలకు వివరించవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రతిఒక్క పథకం గురించి, ప్రతి కుటుంబానికి మండలంలోని అన్నీ గ్రామాలలో వివరించాలని, మేనిఫెస్టో ప్రతులను ప్రతి ఇంటికి అందజేయాలని కోరారు. అభివద్ధి చేసిన పుట్ట మధన్నకు గ్రామంలోని ప్రతి ఒక్కరు ఓటువేసి భారీ మెజారిటితో గెలిపిం చాలని కోరారు. మండల ప్రచారకమిటీ చైర్మెన్ మట్టి సత్యం, సర్పంచ్‌లు జవ్వాజి పుష్పలత, చిడెం నాగయ్య, ఆలం సత్యం,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కుమ్మరి పోచమల్లు, గుమ్మడి శంకర్, సప్పిడి మాంతయ్య యూత్ నాయకులు మడే సత్యనారాయణ, కమ్మల రంజిత్,నీలం రాకేష్, తదితరులు పాల్గొన్నారు

తుడుందెబ్బ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని చిన గంగారాం గ్రామంలో జిల్లా అధ్యక్షులు కష్ణ అధ్యక్షతన శుక్రవారం సంఘ సమావేశం జరిగింది, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ వెంకటాపురం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా అట్టం రవితేజ, ప్రధాన కార్యదర్శి గా మడకం సుధాకర్, ఉపాధ్యక్షులుగా బాడిష కిషోర్, పాయం కష్ణ, సహాయ కార్యదర్శి గా బొగ్గుల సమ్మయ్య, మజ్జ వెంకటేశ్వర్లు,కోశాధికారి సున్నం రాజు, ప్రచార కార్యదర్శి పొదే సురేష్ లను ఎన్నుకున్నారు. జాతీయ కో కన్వీనర్ పొడేం రత్నం పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి హక్కులు, చట్టాలు అమలు కోసం ఆదివాసీలు అందరూ ఉమ్మడిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పాలక ప్రభుత్వాలు ఆదివాసి చట్టాలను విస్మరిస్తూ, గిరిజనేతర వర్గాల కోసం పని చేస్తున్నాయని, అందులో భాగంగా నే జీవో నెంబర్.3 రద్దు చేసారని, ఆదివాసి ల హక్కుల కోసం తుడుం దెబ్బ ఎన్నో ఏళ్ళు గా పోరాటం చేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రజాతీయ కో కన్వీనర్ యాసం రాజు,ఉపాధ్యక్షులు కొముురం ప్రభాకర్, కబ్బాక శ్రావణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి రాజబాబు, జిల్లా కార్యదర్శి మడ్కం చిట్టిబాబు , డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన సర్వేశ్, జిల్లా నాయకులు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ - ములుగు

దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య చేపట్టారు.దుర్గ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా కేంద్రం రామాలయం ప్రాంగణంలో ఆరవ రోజు శ్రీ సరస్వతి దేవి అవతార రూపంలో పూజలు చేసి అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలుగా జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నదాన కార్యక్రమం చేశారు.అన్నదానం చేసి వారి కుటుంబ సభ్యులకి ఉత్సవ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులు లకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఉత్సవ కమిటీ కోరారు.

మేనిఫెస్టోలను వేలం వేస్తున్నారు

- బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిరెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఆసరా పింఛన్లను కాంగ్రెస్, టిఆర్ఎస్ రెండు పార్టీలు తమ స్వార్థం కోసం అంగట్లో బొమ్మలాగా వేలం వేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని మెట్టుపల్లి, మొట్లపల్లి, ఎల్లారెడ్డి పల్లె, ములకలపల్లి, మొగుళ్లపల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమ యంలో గెలవడానికి ఆసరా పింఛన్లను కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అంగట్లో బొమ్మలాగా వేలం వేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ నుండి పోటీ చేస్తున్న నియోజకవర్గ అభ్యర్థులు ఎప్పుడూ ఏ పార్టీలో ఉంటారో తెలియదని, కానీ రాజకీయ సిద్ధాంతాల కోసం నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఒకే పార్టీలో ఉంటూ పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. జిల్లా అధ్యక్షులు కన్నం యుగేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ మోరె రవిందర్ రెడ్డి, నాయకులు పాపయ్య, గణపతి, నిషిధర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, అశోక రెడ్డి, సారయ్య,రాజేందర్, వేణుగోపాల్ రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే బీఆర్ఎస్‌ను బొంద పెడతారు : కీర్తిరెడ్డి

నవతెలంగాణ-రేగొండ

తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలే బొంద పెడతారని భూపాలపల్లి బీజేపీఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పొనగల్లు మడతపల్లి జగ్గయ్యపేట గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొడవటాంచలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ కు శిత్త శుద్ధి లేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్యపె డుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జోస్యం చెప్పారు. భూపాలపల్లికి సైనిక్ స్కూల్, కేంద్రీయ విశ్వవిద్యాలయం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి అధిక మెజార్టీతో తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి గౌడ్, చాడ రఘునాథ రెడ్డి, జిల్లా నాయకులు ఏడునూతుల నిషేధర్ రెడ్డి, చదువు రామచంద్రారెడ్డి, ప్రసాద్‌రావు, తిరుపతిరెడ్డి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం : సునిల్‌రెడ్డి

నవతెలంగాణ - కాటారం

మంథని నియోజకవర్గం అభివద్ధి జరగాలంటే బిజెపి తోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి కాటారం మండలం దామెరకుంట గ్రామం లో ఇతర పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలు కాటారం మండలా ధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ లో చేరారు. సునీల్ రెడ్డి వీరిని పార్టీ కండువాలు కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు. మంథని నియోజక వర్గం లో బీజేపీ జెండా ఎగరాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని సూచించారు. అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గోనె రాజిరెడ్డి , ఎంపీటీసీ ఉడుముల విజయారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తోడే శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, మండల మహిళా మోర్చా అధ్యక్షు రాలు నడిగోట శ్రీవాణి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బాసాని రామస్వామి, కార్యదర్శి రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడిగా కళ్లేపెల్లి దేవేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఎమ్మార్పీఎస్ టీఎస్ పట్టణ అధ్యక్షుడిగా కల్లేపల్లి దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ అభివృద్ధికి దేవేందర్ ఎంతో కృషి చేశారని సేవలను గుర్తించి పట్టణ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు మేడి పాపయ్య, వంగపల్లి శ్రీనివాస్ నేత్రుత్వంలో ఎస్సీ వర్గీకరణ లక్ష్యం గా ముందుకు కొనసాగుతానని తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు కోడెపాక సంజీవయ్య ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్,, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్, భూపాలపల్లి మండల అధ్యక్షులు నేరుపటి అశోక్ ,రేణుకుంట్ల శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబును భారీ మెజారీటీతో గెలిపించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబును గెలిపించాలని మహాదేవపూర్ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మంచి చెసే నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలను చేసి ప్రజలకు దగ్గరగా ఉన్న నాయకుడు శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను ఇంటికి ఇంటికి తీసుకెళ్లాలన్నారు. ఆయనవెంట మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య సీనియర్ నాయకులు వమన్ రావు వార్డు సభ్యులు మేసినేనీ రవిచందర్ దుర్గం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో డ్రై డే...

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సూరారం ఆరోగ్య ఉప కేంద్రం పరిధి గ్రామాల్లో శుక్రవారం డ్రై డే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని వీధుల్లో పర్యటించి రోడ్డుకు ఇరువైపులా, సైడు కాలువలను శుభ్రం చేశారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా,ఫైలేరియా లాంటివి విస్తరిస్తాయని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత పరసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఏదేని అనారోగ్య సమస్యలు సంభవిస్తే ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలని, వారి సలహాలను సూచనలను పాటించాలని వివరించారు. ఈ కార్య క్రమంలో హెల్త్ సూపర్ వైజర్ యం.డి.మాశూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ కె.సత్య నారాయణ, ఎఎన్ఎంలు జీ.కనక దుర్గ, ఎ శైలజ, ఆశాలు యం సారక్క పాల్గొన్నారు.

బీజేపీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి అజ్మీరా అక్కిరాం నాయక్, అడ్వాలపల్లి నాయకపోడు కుల సంఘం పెద్ద బందెల దేవేందర్ ఆధ్వర్యంలో సుమారు యాభై మంది గురువారం రాత్రి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో చేరారు. మంథని నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, బిజెపి మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి గీట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య, శక్తి కేంద్రం అధ్యక్షులు లింగన్న పేట అశోక్ పాల్గొన్నారు.

ఇబ్బందిపెడ్తే సహించేది లేదు

జెడ్పీ చైర్మన్ అసహనం

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని ఆర్టీసీ డిపో పరిధిలోని భూములకు ఆ సంస్థ అధికారులు హద్దులు పెడుతున్న క్రమంలో సమీప ఇంటి నిర్మాణాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న తీరుపై జెడ్పీ చైర్మెన్ పుట్ట మధు శుక్రవారం అసహనం వ్యక్తం చేశారు. అనేక ఏండ్ల క్రితమే గ్రామపంచాయతీ నుంచి స్థానికులకు హద్దులు కేటాయించారని, నాడు ఇంటినిర్మాణాలు జరుగుతున్న క్రమంలో ఆర్టీసీ అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రికార్డులతో మున్సిపల్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి సర్వే చేసుకోవాలని అన్నారు.

కల్లు గీత కార్మికుల సమస్యలపై అన్ని పార్టీలు

మేనిఫెస్టోలో పెట్టాలి : కేజీకేస్



నవతెలంగాణ -తాడ్వాయి

కల్లుగీత కార్మికుల సమస్యలు అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టో పెట్టాలని తెలంగాణ కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులి చిన్న నరసయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాటాపూర్ తాటి వనంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం 66వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించేది ఒక కల్లు గీత కార్మిక సంఘమేనని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు పులి చిన్న నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. అప్పటి ఉమ్మడి రాష్టం, ఇప్పుడు తెలంగాణ రాష్టం మహబూబాబాద్ జిల్లాలోని దాట్ల గ్రామంలో 1957అక్టోబర్ 20 న కల్లు గీత కార్మిక సంగం ఆవిర్భవించిందని, అప్పటి నుండి నేటి వరకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోరాటాలతోనే అనేక సమస్యలు సాధించు కోవడం జరిగిందని అన్నారు. ఇప్పుడు అన్ని పార్టీలు గీత కార్మికుల సమస్య ల పై మేని పేస్టో విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గీత కార్మికుల కు ఒరగబెట్టింది ఏమి లేదని అన్నారు. మునుగోడు ఎన్నికలముందు అనేక హామీలు ఇచ్చిన ఒక్కటీ కూడ అమలు చేయలేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాలకుర్తి రవీందర్ గౌడ్, తాడ్వాయి మండల అధ్యక్షులు బెల్లంకొండ రాజు గౌడ్, గండు సదయ్య గౌడ్, బెల్లంకొండ నరేష్ గడ్డం రాములు పులి రవి, ముద్దసాని రాజేందర్, పాలకుర్తి వెంకట్రాం నర్సయ్య సత్యనారాయణ, లాలయ్య గౌడ్, ఊరుకొండ స్వామి,గడ్డం మొగిలి, ముంజ ప్రదీప్ గౌడ్, బెల్లంకొండ నగేష్ గౌడ్, పులి రాజు గట్టు మల్లయ్య తో పాటు 50 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

సీతక్కను ఆశీర్వదించి గెలిపించాలి

- మహబూబాద్ పార్లమెంట్

మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జి సంధ్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆరు గ్యారెంటీ పథకాల అమలుకై సీతక్కను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని మెహబూబాబాద్ పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి సంధ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తారకరామా కాలనీలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ సామాన్య మానవుడి ఆర్థిక అభివృద్ధికి ఆరు పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తిపలికే విధంగా తీర్పు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గృహలక్ష్మి దళిత బంధు, బీసీ, మైనారిటీ బంధు అనేవి ఎన్నికల స్టంట్ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6గ్యారెంటీ హామీలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, ఎండి. మాజిత్, గుండె కొముురయ్య, జన్ను సాంబయ్య, రత్నం సమ్మయ్య కోట గణేష్, జంగిడి కిషోర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన గరిగే శ్రీనివాస్ ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మతి చెందారు. గరిగే శ్రీనివాస్ మతి పట్ల ఇంటర్మీడియట్ మిత్రు బందం తీవ్ర దిగ్భ్రాంతికి చెందారు. ఆర్థికంగా చతికిలబడిన ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. బాల్యమిత్రుని కుటుంబానికి తోటీ స్నేహితులు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. 1983 -1985 ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరానికి చెందిన మిత్రులందరు తోచినంత ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు 91 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల కాలంలో మతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మిత్రులు వారి కుటుంబీకులను పరామర్శించారు. ఆపదలో ఉన్న తోటి మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవడం మిత్ర బందాన్ని పలువురు ప్రశంశించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గరిగే శ్రీనివాస్ మిత్రులు యాసం రవికుమార్, చింతనిప్పుల బిక్షపతి, సిరికొండ బలరాం, సిద్దోజు లక్ష్మణాచారి, పినిగాని ఆత్మ రావు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి గనుల్లో, డిపార్ట్మెంట్లలో సమేశాలు నిషేధం

- సింగరేణి డైరెక్టర్ బలరాం

నవతెలంగాణ -కోల్ బెల్ట్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి గనులలో, డిపార్ట్మెంట్లలో ద్వార సమావేశాలు నిషేధిస్తూ సింగరేణి డైరెక్టర్ బలరాం (ఫైనాన్స్ అండ్ పా) శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఎవరైనా యూనియన్ నాయకులు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు ఆదేశాలు ధిక్కరించి సమావేశంలో ,ప్రచారాలలో పాల్గొన్నట్లయితే దామాషా పద్ధతిలో వేతనాలు చెల్లించడమే కాకుండా సంస్థ స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని హెచ్చరిక జారీ చేశారు. ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా ద్వార సమావేశాలు నిర్వహించినట్లైతే ఎలక్షన్ కమిషన్ దష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. యూనియన్ నాయకులు , ఉద్యోగులు ప్రచారాలు, సభలలో పాల్గొనకుండా సంస్థ యొక్క ఉత్పత్తి లక్ష్యం పై దష్టి సారించి యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

దొంగతనం కేసులో వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరుసగా దొంగతనాలు చేసిన వ్యక్తికి ఎనిమిదేళ్ల జైలు శిక్ష విధించిన ఘటన మండలంలో నెలకొంది, ఎస్సై తోట మహేందర్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, 2023 సంవత్సరంలో మండల పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన మల్లం వేణు ఇంట్లో రాత్రి సమయంలో బంగారం, డబ్బులు దొంగతనం చేసి అంతేగాక ఆరు బయట పండుకున్న గుగులోతు సునీత మెడలోని బంగారు గోపి తాడు దొంగతనం చేసిన దుర్గాల ధర్మరాజు మండలం నెక్కొండ అను అతనికీ కోర్టు కానిస్టేబుల్ బాదావత్ స్వామి నాయక్ బాధితుల తరపున సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టగా పి పి కె రుధిర వాదించగా నర్సంపేట జూడిషయల్ ఫస్ట్ క్లాస మేజిస్ట్రేట్ రెండు కేసులలో కలిపి 8 నెలల జైలు శిక్ష విధించారని తెలిపారు.

దొంగతనం కేసులో నిందితుడికి శిక్ష పడేల చేసిన చెన్నారావుపేట పోలీసులను నెక్కొండ సీఐ , నర్సంపేట ఏసిపి అభినందించారని పోలీసులు పేర్కొన్నారు.

కృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కాజీపేట



అక్టోబర్ 23 న హనుమకొండ జిల్లాకు విచేస్తున్న మంద కష్ణ మాదిగ రథ యాత్రను విజయవంతం చేయాలనీ ఎంఎస్పి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ చిలువేరు ఆశీర్వాదం మాదిగ అన్నా రు. కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మహిళా సంఘాల నేతలు, కుల పెద్దల సమక్షంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి అయన మాట్లాడుతూ 23న హనుమకొండకు మంద కృష్ణ మాదిగ రథ యాత్రతో విచ్చేస్తుం దని జిల్లాలోని ప్రతిగ్రామం నుండి ప్రజలు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అక్కనుకుంట వెంకటస్వామిమాదిగ,సారంగపాణి మాదిగలు పాల్గొన్నారు.



ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం

అత్యాధునిక వసతులు

దేశంలో 33 వది, తెలంగాణాలో 12 వది

వరంగల్‌లో రెండోది

నవతెలంగాణ- హనుమకొండ

హనుమకొండలో పూర్తిస్థాయి ఐవీఎఫ్ కేంద్రం ఒయాసిస్ ఫెర్టిలిటీని ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ హాస్పిటల్ ఎండీ, సీనియర్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఏ.నరసింహా రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. దేశంలో 33వది, తెలంగాణాలో 12వది వరంగల్‌లో రెండోది. అత్యాధునిక ఐవీఎఫ్ ల్యాబ్‌లు, అధునాతన సాంకేతికతతో పురుషులు, మహిళలకు వ్యక్తిగత సంతానోత్పత్తి చికిత్సలను అందించనుంది. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జీ రావు మాట్లాడుతూ మా లక్ష్యం టైర్ 2, టైర్ 3, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న జంటలకు సంతానోత్పత్తి చికిత్సలను అందుబాటులోకి తేవడమేనని చెప్పారు.

పదేపదే గర్భస్రావాలతో బాధపడుతున్న మహిళలకు సహాయం చేయడానికి అధునాతన సాంకేతికత అందుబాటులో కలదన్నారు. ఇంప్లాంటేషన్ వైఫల్యాలు, ట్యూబల్ అడ్డుపడటం, ప్రసూతి వయస్సు, పీసీవోఎస్, ఎండోమెట్రియోసిస్ మాతత్వాన్ని పొందవచ్చన్నారు. నిరాశతో జీవనం సాగిస్తున్న దంపతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత సురక్షితమైన, సామరస్యపూర్వమైన మాతత్వపు ప్రయాణంలో సహాయం చేయనున్నామని తెలిపారు. మా వద్ద ఉత్తమ సంతానోత్పత్తి టీమ్ కలదన్నారు.

మా అధునాతన సంతానోత్పత్తి చికిత్సలు సీఏపీఏ, ఐవీఎం అనేది పీసీవోఎస్, క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళలకు ఒక వరం అన్నారు. ఇది ఎటువంటి దుష్ప్రభావాలు లేని సురక్షిత ఎంపిక అవుతుందన్నారు. ప్రీ ఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్ బహుళ గర్భాలను తగ్గించడంలో సహాయపడగలమని తెలిపారు. ఐవీఎఫ్ సక్సెస్ రేటును మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.

ఒయాసిస్ ఫెర్టిలిటీకి సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కష్ణ చైతన్య మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం, పురుగు మందులు, ఇతర పర్యావరణ కారకాల వల్ల పురుషుల్లో వంధ్యత్వం పెరుగుతోందని తెలిపారు. మా వద్ద 'ఆండ్రోలైఫ్' పేరుతో ప్రత్యేక పురుష సంతానోత్పత్తి కేంద్రాలు కలవన్నారు. దీని ద్వారా పురుషులకు అధునాతన సంతానోత్పత్తి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ ఉండి బిడ్డను కనాలనుకునే పురుషులు సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించాలన్నారు. క్యాన్సర్ చికిత్సకు ముందు స్పెర్మ్‌లను సంరక్షించడానికి, పేరెంట్‌హుడ్ జర్నీని ప్రారంభించేందుకు వీలు కల్పించే సంతానోత్పత్తి సంరక్షణను చేపట్టాలని పేర్కొన్నారు.

వరంగల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఏ.నరసింహారెడ్డి మాట్లాడుతూ వంధ్యత్వానికి లోనుకాకుండా పురుషులు పితృత్వాన్ని పొందేందుకు మైక్రోఫ్లూయిడిక్స్, మైక్రోటెస (మైక్రోసర్జికల్ టెస్టిక్యులర్ స్పెర్మ్ ఎక్స్‌ట్రాక్షన్) అత్యాధునికమైన సంతానోత్పత్తి ప్రక్రియలు కలవన్నారు. సంతానోత్పత్తి చికిత్సను ఆలస్యం చేయడం మంచిది కాదన్నారు. ఎందుకంటే, ఇది చికిత్స ఫలితంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.

ఒయాసిస్ ఫెర్టిలిటీ, వరంగల్, హనమకొండ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు మాట్లాడుతూ మా రెండో సెంటర్ హనమకొండలో ప్రారంభించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ సెంటర్ ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆనందాన్ని అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు. సంతానోత్పత్తి చికిత్సలపై అవగాహన లేక పోవడమే జంటలలో నిస్సహాయతకు కారణమన్నారు. పురుషులు, మహిళలు ఇద్దరూ వంధ్యత్వాన్ని అధిగమించడంలో సహాయపడటానికి మా వద్ద అత్యుత్తమ ఐవీఎఫ్ ల్యాబ్‌లు, సాంకేతికతలు ఉన్నాయని చెప్పారు. మా విస్తత శ్రేణి చికిత్సలలో ఓఐటీఐ, ఐయూఐ, ఐవీఎఫ్, సీఏపీఏ ఐవీఎం సంతానోత్పత్తి సంరక్షణ, దాతల చికిత్సలు తదితర ఉన్నాయన్నారు. సరైన రోగనిర్ధారణ, చికిత్స, పీజీటీ, ఈఆర్ఏ (ఎండోమెట్రియల్ రిసెప్టివిటీ అర్రే) వంటి సాంకేతికతలతో గర్భం దాల్చే సమయాన్ని తగ్గించాలని భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో గర్భం దాల్చవచ్చని తెలిపారు. ఒక సంవత్సరం తర్వాత కూడా గర్భం దాల్చలేకపోతే దంపతులు సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీ అంజనీదేవి, డాక్టర్ బీ.సంధ్యా రాణి, క్లినికల్ హెడ్,ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, ఒయాసిస్ ఫెర్టిలిటీ, వరంగల్, హనమకొండ, సుధాకర్, ఒయాసిస్ ఫెర్టిలిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 9959154371 / 9985310069 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం సి-విజిల్

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘన లో పౌరుని చేతిలో సి- విజిల్ మొబైల్ ఆప్ ఒక బ్రహ్మాస్త్రం అని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావిణ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సి- విజిల్ మొబైల్ ఆప్, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లో భాగంగా ప్రజలకు చైతన్యం ఫిర్యాదులకు, టోల్ ఫ్రీ నెంబర్1950, కరపత్రాలు, గోడ ప్రతులను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ ప్రస్తుతం ఈ యాప్ ఆధునీకరించి ఫ్లయింగ్ స్క్వాడ్ తో అనుసంధానం చేయడం వల్ల ఎన్నికల ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు ఫిర్యాదులు ఈ యాప్ అప్లోడ్ తో 100 నిమిషాల వ్యవధిలో దర్యాప్తు చేసి ఫిర్యాదు దారుడు తెలుసుకొనే విధంగా ఈ ఆప్ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు.సి- విజిల్ మొబైల్ ఆప్ ద్వారా ఇప్పటివరకు 16 ఫిర్యాదులు అందాయని అన్నారు. ఉఈ ఆప్ పై మరింత ప్రజల్లో మరింత ప్రాచుర్యం కల్పించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రశాంత, పారదర్శక ఎన్నికలే లక్ష్యంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు







నవతెలంగాణ-సుబేదారి

దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కతి మనదని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన మహిళ ఉద్యోగినులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగినులు వారి పిల్లలు ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ వేడుకలు మహిళల ఆటపాటల మధ్య కన్నుల పండుగగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదని పేర్కొన్నారు. పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. అలాంటి గొప్ప పండుగను మన కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగులను ప్రజలను చైతన్యపరిచి ఓటింగ్ శాతాన్ని పెంచుటకు కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ట్రైన్ కలెక్టర్ శ్రద్ద శుక్ల జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ ,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్,జిల్లా నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఆకుల రాజేందర్,జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావులు మాట్లాడుతూ ఉద్యోగ సోదరీమణులందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటూ జిల్లాలోని ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ , దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమంగా పేర్చిన బతుకమ్మలకు అతిథులు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి. డిఆర్డిఎ శాఖకు లభించినది.బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అన్ని శాఖల వారికి షీల్డ్ లను బహుకరించారు. ఈ వేడుకల్లో జిల్లా అధికారులు మధురిమ,నీరజ,మాధవి లత, ఉద్యోగ సంఘాల నాయకులు బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్, డాక్టర్ ప్రవీణ్, దాస్య నాయక్, శ్యాంసుందర్, రాము నాయక్, కత్తి రమేష్, లక్ష్మీప్రసాద్, మోయిస్, మహిళా ఉద్యోగులు జయంతి, శ్రీలత, పావని, ఇందిరా, యమునా, రజిత, రాజమణి, స్వాతి, కళ్యాణి, శిరీష, చీరాల మాధవి, సుష్మ కల్పన, మంజుల, గాయత్రి, శ్రీవాణీ, సరస్వతి, మనోహర తదితరులు పాల్గొన్నారు.

నిట్‌లో ఘనంగా దసరా బతుకమ్మ వేడుకలు..

కాజీపేట : తెలంగాణ సాంస్కతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ వేడుకను జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు డైరెక్టర్ బిద్యధర్ సుబుది, స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ శ్రీనివాసచార్య, ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్ హితేష్ బోర్కర్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అలాగే దసరా పండుగను పురస్కరించుకొని నిట్ సెంట్రల్ లైబ్రరీ వద్ద సరస్వతి పూజలు చేయడం జరిగింది. వేడుకలలో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రకరకాల పువ్వులతో బతుకమ్మలు పేర్చి ఆటపాటల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ బిధ్యాధర్ సుబుధి మాట్లాడుతూ సాంస్కతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడానికి బతుకమ్మ దసరా వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జున స్కూల్లో బతుకమ్మ వేడుకలు

శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పర్వదినం నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రిన్సిపాల్ వినీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐసిఏఐ భవన్లో బతుకమ్మ సంబరాలు

హనుమకొండ చౌరస్తా : ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సిఏ రాయబారాపు హరికష్ణగారి అధ్యక్షతన శుక్రవారం బతుకమ్మ పండగ ను ఘనంగా హంటర్ రోడ్‌లోని ఐసిఏఐ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ చైర్మన్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ తొమ్మిది రోజుల ఉత్సవాల్లో భాగంగా వరంగల్ ఐసిఏఐ భవన్లో బతుకమ్మ సంబరాలను మహిళలందరూ కలిసి సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. మొదటిసారి ఐసిఏఐ భవన్లో నిర్వహించడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఈ ఆనవాయితిని ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఛార్టర్డ్ అకౌంటెంట్స్ విద్యార్థులు పాల్గొని దాండియా ఆటలతో ప్రాంగణంలో ఒక్కసారిగా కేరింతలతో అందరిని ఆలోచింపజేశాయి. రంగురంగుల పూలను తెచ్చి త్రికోణకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మను చుట్టూ చప్పట్లు చరుస్తూ, బతకమ్మ పాటలను పాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఇలా జరుపుకోవడం వల్ల మహిళలు పని వొత్తిడి నుండి దూరంగా చాలా ఆహ్లాదకరంగా పండుగను జరుపుకుంటారు అని చైర్మన్ సీఏ. రాయబారపు హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఏఐ బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ పూజారి, స్టూడెంట్ చైర్మన్ సుజిత్ మాదారపు, చంచల్ అగర్వాల్, దివ్య పూజ రవళి సీఏ విద్యార్థులు, ఆడిట్ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





విద్యా రంగానికి ప్రభుత్వం చేసిందేమీ లేదు



నవతెలంగాణ-హసన్‌పర్తి

- ఓట్ల కోసం ఇంటికి వచ్చే నాయకులను తరిమికొట్టాలి
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి తొమ్మిది ఏండ్లలో చేసిందేమి లేదని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్ స్టాలిన్ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అధ్యక్షతన జరి గింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు బడ్జెట్‌లో కనీస నిధులు కేటాయిం చలేక పోయిందన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదని, పాఠశాలలు, కళాశాలల్లో సరిపడా సిబ్బంది లేరని అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టే విధంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఆంధ్రపాలకుల కన్న తక్కువ నిధులు కేటాయిం చి విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. విద్యను ప్రైవేట్ పరం చేసే దిశగా కుట్ర చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు రానున్న రోజుల్లో విద్య అందని ద్రాక్షగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగంలో 23 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులకు రూ.5 వేల కో ట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్ర భుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతులు కరువయ్యాయని, ప్రభుత్వ యూనివర్సీ టీలు సమస్యల నిలయాలుగా మారాయని, విద్యార్థుల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఓట్ల కోసం వచ్చే నాయకులను తరిమికొట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకృష్ణ, రెహమాన్, బానోత్ రాఘురాం, కాసొజ్ నాగజ్యోతి, సి.రాజు,ఎన్.సత్యా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాషబోయిన సంతోష్, ఉట్కూరి ప్రణీత్‌గౌడ్, ల్యాదాల్ల శరత్, లోకేష్, జోసెఫ్, జనార్ధన్, అన్వర్, మురళి కృష్ణ, సన్నీ గౌడ్, ఆంజనేయులు, సాయి, రవితేజ పాల్గొన్నారు.

సరస్వతీమాతగా ఓరుగల్లు భద్రకాళి దర్శనం





నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలోని పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళి అమ్మవారు చదువుల తల్లి సరస్వతి మాతగా దర్శనం ఇచ్చారు. దేవి శరన్నవరాత్రులు ఆరవ రోజు ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి ఉదయం గం॥4-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. ఉదయం అమ్మవారికి గంధోత్సవము నిర్వహించి సాయంకాలం సాలభంజిక వాహన సేవ నిర్వహించి అమ్మవారికి లక్ష బిల్వార్చన చేశారు.అనంతరం సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. సరస్వతీమాతగా అలంకరింపబడిన అమ్మవారి దర్శనం వల్ల సాధకుడికి సకల విద్యలు సమకూరుతాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలోప్రభుత్వ చీఫ్‌విప్, దాస్యం వినయభాస్కర్ రేవతి దంపతులు, శారదా విద్యాసంస్థలు, అధినేతలు, సందెపూడి రవిశంకర్-మానస దంపతులు, ముప్పిడి సుధీర్‌రెడ్డి-అర్పిత దంపతులు, తిక్కవరపు కేశవరెడ్డి-మంజుల దంపతులు, అభిరాత్రెడ్డి-సింధూర దంపతులు ఉభయదాతలుగా ఉన్నారు.

కాజీపేట : దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాజీపేట మండలం కడిపికొండ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం నందు పూజారి జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించగా కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శివ క్రాంతి రాకేష్ శ్రావణ్ పవన్ ప్రశాంత్ వినోద్ శివ హరి పాల్గొన్నారు.

ఆత్మకూర్ : కోరి కొలిచేవారికి కొంగు బంగారం దుర్గామాత అనుగ్రహం ఉంటే అన్నింట్లో రాణిస్తామని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు.శుక్రవారం ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ గ్రామంలో విగ్నేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ రెడ్డి, ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్, సముద్రాల బిక్షపతి, వివేక్, సాయి తేజ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన దుర్గ అమ్మవారికి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మూలా నక్షత్రం రోజున సరస్వతి దేవి అలంకారంలో పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి పర్యవేక్షణలో వేద పండితులు శ్రావణ శాస్త్రి ఆధ్వర్యంలో విద్యా ప్రదాత సకల కలల అధిష్టాన దేవత సరస్వతి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. అమ్మవారి ఉత్సవమూర్తికి విశేష పూజలు నిర్వహించే 108 చొప్పున పెన్నులను ఉత్సవమూర్తులకు మాలలు వేశారు. నోటు పుస్తకాలపై ఓంకారం లికించి పూజించే పుస్తక ప్రసాదాలను పంపిణీ చేశారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో స్వయంగా పూజల్లో పాల్గొని సరస్వతీ అమ్మవారి అష్టోత్తరము, శ్యామల దండకం పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో మాలదారులు మహిళలు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శివ మార్కండేయ ఆలయంలో, ఎస్‌పిటి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పెద్దకొడపాక గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఏడవ రోజు దుర్గాదేవిని మహా సరస్వతిగా అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, అనుదీప్ శర్మలు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ, చండీ హెూమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.